అంధు అక్షరప్రదాత లూయిూ బ్రెయిలీ

నవతెలంగాణ-సంగారెడ్డి

అంధుల అక్షరప్రదాత లూయిూ బ్రెయిలీ అని సీనియర్ సివిల్ జడ్జి జే.హన్మంతరావు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా శిశువికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిూ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందులు కూడా చదవడానికి వీలుగా ప్రత్యేక లిపిని కలనుకున్నాడని పేర్కొన్నారు. బ్రెయిలీ లిపి ఆధారంగా ఎంతో మంది అందులు ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలిపారు. సామాన్యులకు కూడా తీసిపోని విధంగా అన్ని రంగాల్లో అందులు రాణిస్తున్నారని అన్నారు. అందులందరూ తమ వైకల్యాన్ని మరచి మనోస్త్యైర్యంతో పట్టువదలకుండా కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డిలో దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా న్యాయ సహాయం చేయబడుతుందని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి ఎ.పద్మావతి మాట్లాడుతూ అందులు సైతం అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. అనంతరం లూయిూ బ్రెయిలీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్‌రెడ్డి, అందుల సంక్షేమ సంఘం ప్రతినిధులు బిక్షపతి, జ్ఞానేశ్వర్, ప్రవీణ్‌కుమార్ గౌడ్, అంధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 5 జనవరి 2023

లబ్ధిదారులకు చెక్కులందజేత

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని వీరాపూర్, బేగంపేట, తలారివానిపల్లి, వడ్లూర్, తోటపల్లి గ్రామాల్లోని లబ్ధిదారులకు బుధవారం మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు ప్రజలకు ఆర్థికంగా భరోసానిస్తున్నాయని ఎమ్మెల్యే రసమయి తెలిపారు. సర్పంచులు గన్నమనేని అనిత, సంజీవ రెడ్డి, వంకాయల సరిత, నర్సింగరావు, ఏఎంసీ డైరెక్టర్, రజక సంఘం మండలాధ్యక్షుడు దీటీ రాజు, టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, కనగండ్ల తిరుపతి, బోయినిపల్లి శ్రీనివాస్ రావు, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్మికులుగా గుర్తింపులేదు కనీస వేతనమూ రాదు

- వెట్టి చేయిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- స్కీమ్‌ల ప్రయివేటీకరణ.. నిధుల కోత
- స్కీం వర్కర్లపై ప్రభుత్వాల నిర్లక్ష్యం
- రేపు దేశవ్యాప్త నిరసనలకు సీఐటీయూ పిలుపు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో టీచర్లు, ఆయాలు, ఆరోగ్య శాఖలో ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకంలో వంట ఏజెన్సీ కార్మికులు, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇందిరా క్రాంతి పథంలో వీఓఎలు, సర్వశిక్ష అభియాన్, ఎన్‌హెచ్‌ఎంలో వివిధ స్కీముల్లో పని చేస్తున్న వర్కర్లున్నారు. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందుతోంది. ప్రాథమిక దశలో విద్యనందిస్తున్నారు. పౌష్టికాహార లోపం, రక్త హీనత వంటి సమస్యలను అధిగమించేందుకు దోహదపడుతున్న అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ బాధ్యత నుంచి తప్పుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పజెబుతున్నారు. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో అనేక సెంటర్లకు ఆహారం అందించే పనిని అక్షయపాత్ర అనే సంస్థకు కట్టబెట్టారు. నిధులు కూడా తగ్గిస్తున్నారు. దీని వల్ల నాణ్యమైన గుడ్లు, పౌష్టికాహారం అందట్లేదు. ఆశా కార్యకర్తలు గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణతో పాటు సుఖ ప్రసవాలు చేయించేందుకు తమ బాధ్యతగా వారికి ఆరోగ్య పరమైన అవగాహన కల్పిస్తున్నారు. రాత్రింబవళ్లు అనేది లేకుండా పని చేస్తున్నారు. వీరికి పారితోషికం కింద కాన్పుకు ఇంత అని చెల్లిస్తున్నారు. నెలంతా పనిచేసినా రూ.950కు మించి ఇవ్వట్లేదు. మూడు వేల స్కూళ్లల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. సుమారు 8 వేల మంది వర్కర్లు పనిచేస్తున్నారు. వీరికి పెరిగే ధరలకు అనుగుణంగా ఛార్జీలు పెంచట్లేదు. గౌరవ వేతనం కేవలం .వెయ్యి రూపాయలే ఇస్తున్నారు. వంట గదుల్లేకపోయినా ఎంతో కష్టపడి భోజనం చేసి పెడుతున్నారు. ఈజీఎస్ పథకం వల్ల గ్రామీణ పేదలకు పని గ్యారంటీ లభించింది. ఈ పథకం వల్ల కూలీలకు పని దొరుకుతుందనే భరోసా రావడం వల్ల ఇతర పనుల్లో కూలీలకు రేట్లు కూడా పెరిగి కాస్త ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. పథకం అమల్లో కీలకంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను టీఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాటు తొలగించింది. అనేక పోరాటాల వల్ల తిరిగి తీసుకున్నా వారికి వేతనాలివ్వట్లేదు. ఇంది రాక్రాంతి పథంలో పని చేస్తున్న వీఓఎలకు కనీస వేతనాలివ్వట్లేదు.

అమలు కాని ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానం

స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించడంలేదు. దేశ వ్యాప్తంగా స్కీమ్ వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశారు. కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనాలివ్వాలని డిమాండ్‌తో ఉద్యమాలు జరిగాయి. వీటి ప్రభావంతో 2013 మే నెలలో 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనాలివ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీమ్‌ల ప్రయివేటీకరణ ఆపాలని తీర్మానం చేసింది. తీర్మానం చేసి ఎనిమిదేళ్లు గడుస్తున్నాయి. ఇంత వరకు ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోవట్లేదు. ఏ స్కీమ్‌ను ఎప్పుడు ప్రయివేటీకరిస్తారో తెల్వని పరిస్థితుల్లో స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత అనేది లేకుండా పోతోంది.

> స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదు. కనీస వేతనాలివ్వడం లేదు. వాళ్లతో వెట్టి చేయిస్తున్నారు. ఏటేటా స్కీమ్‌లను ప్రయివేటీకరించడం... నిధుల్ని తగ్గించడం పరిపాటిగా మారింది. ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ స్కీమ్స్ వల్ల సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు నెరవేరుతున్నాయని అనేక నివేదికలు చెబుతున్నాయి. స్కీమ్స్‌లను బలోపేతం చేయడం కోసం నిధులు పెంచి అందులో పని చేస్తున్న వాళ్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలివ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. అందుకే సీఐటీయూ స్కీమ్స్ వర్కర్లందర్నీ కదలించి దేశ వ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధమైంది. ఈ నెల 6న దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపు నిచ్చింది.


గంటల పాటు పని చేసినా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వట్లేదు. కొద్ది పాటి వేతనాలకు తోడు నిత్యం పెరుగుతున్న ధరల ప్రభావం వల్ల పూట గడవడం కష్టంగా మారుతోంది.

రేపు దేశవ్యాప్త నిరసనలు

స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్కీమ్ వర్కర్లు శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోనూ స్కీమ్ వర్కర్లు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇప్పటికే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయా జిల్లా, మండల కమిటీలు విస్తృత ప్రచారం నిర్వహించాయి. కరపత్రాలు, పోస్టర్ల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, మిడే మిల్స్ కార్మికులు, ఐకేపీ వీఓఎలు, ఉపాధి హామీలో పనిచేసే వాళ్లు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.సాయిలు, సిద్దిపేట సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, మెదక్ జిల్లా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్ కోరారు. కలెక్టరేట్లు, మండల కేంద్రాల్లో వివిధ రూపాల్లో నిరసన తెలుపనున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పార్టీ టికెటిస్తే పోటీ చేస్తా

- ఎమ్మెల్యే కావాలనేది జీవిత లక్ష్యం
- 40 ఏళ్ల రాజకీయ అనుభవం
- నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న
- సంగారెడ్డిలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం
- డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'పార్టీ టికెట్ ఇస్తే వచ్చే ఎన్నికల్లో సంగారెడ్డి నుంచి పోటీ చేస్త. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది. నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న. కేసీఆర్ వెంట పార్టీ మారితే ఇప్పటికే మూడు సార్లు ఎమ్మెల్యే అయ్యే వాణి. టీఆర్ఎస్‌లో చేరడం కాస్త ఆలస్యమైనందున అవకాశాలు రాలేదు. ఇప్పటికైనా సంగారెడ్డి టికెట్ ఇవ్వాలని పార్టీని కోరుతున్నారు. గెలుపుకు కావాల్సిన అన్ని అర్హతలు నాకు ఉన్నాయి. బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం. నాకు టికెట్ ఇవ్వాలని అడగడం తప్పుకాదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి పనిచేస్త. పార్టీలో ఏలాంటి గ్రూపుల్లేవు. ఎవరితో తగాదా లేదు. టికెట్ ఇస్తే పోటీ చేయాలని ఉంది. ఎమ్మెల్యే కావాలనేది జీవిత లక్ష్యం. అందుకే సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులను కోరుతున్నా. నియోజకవర్గమంతటా పర్యటిస్తా' అని ఉమ్మడి మెదక్ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం అన్నారు. బుధవారం స్థానిక ఎల్ఎన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీలో ఉన్నప్పుడే నాకు సంగారెడ్డి టికెట్ కన్‌ఫాం అయ్యిందని, అప్పట్లో పొత్తులో భాగంగా బీజేపీ ఇవ్వడం వల్ల పోటీ చేయలేకపోయానని గుర్తు చేశారు. 2016లో టీఆర్ఎస్‌లో చేరాక కేసీఆర్, హరీష్‌రావు మార్గదర్శకంగా పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్నానని పేర్కొన్నారు. గత ఎన్నికలప్పుడు కూడా టికెట్ ఆశించానని, ఇట్టి విషయం సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు తెలుసునన్నారు. ఈ సారి కూడా టికెట్ ఇవ్వాల్సిందిగా మంత్రి హరీష్‌రావును కోరారనని, ఇట్టి విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పినట్లు తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేస్తున్న నాలాంటి వ్యక్తులు పోటీ చేయాలని ఆశించడం తప్పేమీ కాదన్నారు. ఎమ్మెల్యేగా గెలవడానికి అవసరమైన అన్ని అర్హతలు తమకు ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్థిక, అంగబలం విషయంలోనూ తానేమీ తక్కువ కాదన్నారు. సంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో ఏలాంటి గ్రూపులు లేవన్నారు. నేను ఎమ్మెల్యే టికెట్ కోరడమనేది పార్టీకి వ్యతిరేకమైన చర్య కాదన్నారు. అడగనిది అమ్మ అయినా అన్నం పెట్టదనే విషయం దృష్టిలో పెట్టుకునే టికెట్ కావాలనే అభిప్రాయాన్ని మీడియా ద్వారా తెలియజేస్తున్నానన్నారు. కష్టపడి పనిచేస్తున్న నాకు టికెట్ ఇవ్వాలనేది నా కోరిక అని స్పష్టం చేశారు. నాకు ఇవ్వడం కుదరని మరొకరికి టికెట్ ఇచ్చినా తాను మాత్రం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే వ్యక్తిగా పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేస్తానని స్పష్టం చేశారు. గొంతులో ప్రాణమున్నంత వరకు బీఆర్ఎస్‌ను వీడిపోయేది లేదన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో రైతు సంక్షేమ పథకాలు అమలుతున్నాయన్నారు. డీసీసీ బ్యాంకు నుంచి కూడా రైతుల కోసం అనేక సబ్సిడీ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఒకప్పుడు డీసీసీబీ అవుట్ స్టాండింగ్ ఉండేదని ప్రస్తుతం రూ.2 వేల కోట్లకు చేరిందన్నారు. డీసీసీబీ ద్వారా గృహ, వాహన, బంగారు, సబ్సిడీ రుణాలిస్తున్నామని తెలిపారు.

రేపు ప్రజాదర్బార్

నవతెలంగాణ-తొగుట

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు. 13వ తనిఖీలో బాగంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు ప్రజాదర్బార్‌కు అన్ని గ్రామాల ప్రజలు హాజరు కావాలని కోరారు. గత డిసెంబర్ 23 నుంచి ఈ నెల 5 వరకు గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించారని తెలిపారు. తనిఖీపై తుది నివేదిక సమర్పించేందుకు ప్రజాదర్బార్ ఏర్పాటు చేశామని, కూలీలు అందరూ పాల్గొనాలని తెలిపారు.

ఎస్సై, కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్ష ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ-సిద్దిపేట

బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్ష కోసం అర్హులైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని, అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సరోజ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్ ఈవెంట్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణ కోసం స్టడీ సర్టిఫికెట్లు, ఈవెంట్స్ క్వాలిఫై సర్టిఫికేట్, లెటెస్ట్ క్యాస్ట్, ఇన్‌కం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో నేరుగా స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎస్సై, కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్ష కోసం ఉచిత శిక్షణ తరగతులు ఈ నెల 9 నుంచి ప్రారంభమవుతాయని, 75 హాజరుశాతం ఉన్న విద్యార్థులకు ప్రతి నెల రూ.వెయ్యి మూడు నెలల పాటు ఇస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం 08457-224941, 9966673095 లలో సంప్రదించాలని, పాత డీఈఓ కార్యాలయం పక్కన ఉన్న బీసీ స్టడీ సర్కిల్‌లో సంప్రదించాలని కోరారు.

రేపు రేషన్ బియ్యం బహిరంగ వేలం

నవతెలంగాణ-తొగుట

రేషన్ బియ్యం బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని ఇంచార్జ్ తహసీల్దార్ మహమ్మద్ జహీర్ అన్నారు. అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడిన దాదాపు 354 క్వింటాళ్ల పైచిలుకు రేషన్ బియ్యం ఎంఎల్‌ఓ పాయింట్లో నిల్వ చేశామని తెలిపారు. అదనపు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంఎల్‌ఓ పాయింట్‌లో బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గొనే వ్యక్తులు రూ.5 వేల దరావత్తుగా డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. అధిక వేలం పాట పాడిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరుకులు అప్పగిస్తామన్నారు. వేలంపాటలో పాడిన ధరలో 50 శాతం డబ్బులు అదే రోజున చెల్లించాలని తెలిపారు.

కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



పోలీసుల చొరవతో కదిలిన యాజమాన్యం

నవతెలంగాణ-చేగుంట

వెంకటేశ్వర కాయర్స్ పరిశ్రమలో అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం డిమాండ్ చేశారు. చేగుంట మండలం చిన్నశివునూరు గ్రామ పరిధిలోని వెంకటేశ్వర కాయర్స్ పరిశ్రమలో అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు భోజన విరామ సమయం విషయంలో ఎలాంటి నిబంధనలు లేవని ప్రశ్నించిన కార్మికులను యాజమాన్యం అక్రమంగా విధుల నుంచి తిలగించిందన్నారు. వారం రోజులుగా యాజమాన్యంతో విన్నవించుకున్నా సరైన స్పందన రానందున ధర్నా నిర్వహించామన్నారు. పరిశ్రమ యాజమాన్యం బహిరంగంగానే చట్టాలను ఉల్లంఘిస్తోందని విమర్శించారు. 8 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులను పర్మినెంటు చేయకుండా, బోనస్ చెల్లించకుండా, కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తోందన్నారు. కార్మికుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలో కనీసం మూత్రశాలలు కూడా లేవని దుయ్యబట్టారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.బాలమని, కార్మికులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర కాయర్స్ పరిశ్రమ యాజమాన్యం పోలీసుల చొరవతో కదిలింది. పరిశ్రమ నుంచి తొలగించిన కార్మికులను యథావిధిగా గురువారం నుంచి విధుల్లోకి రావాలని తెలిపింది. సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనతో యాజమాన్యం స్పందించిందని కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం ప్రజా ప్రతినిధులు మంత్రిని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరించి ముందుండాలన్నారు. కెసిఆర్ కిట్టు, దళిత బంధువు, రైతు బంధువు, ఆసరా పింఛని, రైతు బీమా, సంక్రాంతి తర్వాత నిరుపేదలందరికీ స్థలం ఉన్న వారందరికీ మూడు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణ కోసం ప్రభుత్వం ఇస్తుందని పేదవారికి దరికి చేరేలా కషి చేయాలని స్థానిక నాయకులకు ప్రజాప్రతినిధులకు ఆయన పిలుపునిచ్చారు. గజ్వేల్ నియోజకవర్గం అభివద్ధి దశగా ముందుకు వెళుతుందని దీనికి అందరి కషి అవసరమని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉండడం నియోజకవర్గం ప్రజలు, ప్రజాప్రతినిధులు చేసుకున్న అదష్టం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులను కల్పిస్తున్నామని ఈ విషయాన్ని కూడా స్థానిక ప్రజలకు విషయం చెప్పి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసూతి చేసుకుంటే తెలంగాణ ప్రభుత్వం అన్ని వైద్య సేవలు అందిస్తుందని ప్రజలకు వివరించాలన్నారు. మంత్రి హరీష్ రావు, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో గజ్వేల్ మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి అమరావతి శ్యాం మనోహర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కష్ణ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఆంజనేయులు, జాలిగామ ఎంపీటీసీ రాజిరెడ్డి, కొల్గురు ఎంపీటీసీ జ్యోతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు జెడ్పీటీసీ శంకుస్థాపన



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలో బుధవారం జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి పలు అభివృద్ధి పనులను బుధవారం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పద్మనాభునిపల్లి గ్రామంలో ఎంపీ పర్యటించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ 5లక్షలు, ముదిరాజ్ మత్స సంక్షేమ భవనానికి ఎంపీ కోటా నుండి 5 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు.ఈ సందర్భంగా తాము ఎంపీ ఆదేశాల మేరకు పనులకు శంకుస్థాపన చేశామన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం మెదక్ ఎంపీ కషి చేస్తున్నారని పేర్కొన్నారు.

రుచికరమైన భోజనం అందించాలి

పిల్లలకు నాణ్యమైన పౌష్టికహారం అందించాలని జెడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి పద్మనాభునిపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకీ రామ్, వంట సిబ్బందికి సూచించారు. ఈ మేరకు బుధవారం దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి మండల ప్రాథమికొన్నత పాఠశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలతో ముచ్చటించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కనకయ్య,గ్రామ సర్పంచ్ కండ్లకొయ్య పర్శరాములు,ఉపసర్పంచ్ మీస మల్లయ్య,ఎస్సీ కమ్యూనిటీ హాల్ సంఘం సభ్యులు వేముల శ్రీనివాస్, ముక్కపల్లి బాబు, రాజయ్య రాజేశం, కనకరాజు మత్స్యకారులు సంఘంసభ్యులు కుకునూరి ఎల్లం, మండల పరమేష్,కనకయ్య, బాలయ్య, లింగం, నర్సింలు,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్



నవ తెలంగాణ-మిరుదొడ్డి

పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉందని ఎంపీటీసీ భాగ్య చిరంజీవి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలపై భారం వేసిందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులకు వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల కరెంటు పాటు ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా అర్హులైన వారికి అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పరుశురాములు యాదగిరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ప్రజాహిత ఫౌండేషన్ చేయూత



నవ తెలంగాణ-రాయపోల్

నిరుపేద కుటుంబాలను ఆదుకుంటూ... చేయూతనిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు ప్రజాహిత ఫౌండేషన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి అని బేగం పేట సర్పంచ్ మంద ప్రవీణ్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని బేగంపేట్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తునికి ఎల్లయ్య మరణించాడు. సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ ఎల్లయ్య మరణించిన విషయం మోహన్ రెడ్డికి తెలపగానే తన వంతు సహాయకంగా అంత్యక్రియల ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. ఎల్లయ్యది నిరుపేద కుటుంబం కావడంతో కనీసం అంత్యక్రియలు కూడా నిర్వహించడానికి ఇబ్బందికరమైన పరిస్థితి ఉండడంతో దాతల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాచారం తెలపగానే స్పందించి సహాయం చేసిన మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన మండల అధ్యక్షులు తిగుల్ల స్వామి, నాయకులు చంద్రం, స్వామి, నాగరాజు, లక్ష్మీనారాయణ, సత్తయ్య తదితరులు ఉన్నారు.

గ్రామాలను సందర్శించిన జెడ్పీ సీఈవో రమేష్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల, కుచనపల్లి గ్రామాలను బుధవారం జెడ్పీ సీఈవో రమేష్ సందర్శించారు. గ్రామ పంచాయతీల రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామాలలోని నర్సరీ కేంద్రాల పనితీరు బాగుందన్నారు. ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమారస్వామి, సర్పంచ్ తోడేటి రమేష్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ జనగామ రవీందర్ రావు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, రాజమ్మ పాల్గొన్నారు.

హమాలీ అంజయ్య అదృశ్యం



నవతెలంగాణ-జగదేవపూర్

హమాలీ అదృశ్యమైన సంఘటన జగదేవపూర్ మండలంలో చోటు చేసుకుంది. జగదేవపూర్ గ్రామానికి చెందిన రాగుల అంజయ్య(50) 3 రోజుల క్రితం అదృశ్యమయ్యారు. జగదేవపూర్‌లోనే హమాలీ పని చేస్తూ జీవనం సాగించే అంజయ్య కనబడకుండా పోవడంపై కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. అంజయ్య కుమారుడు రవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చుట్టుపక్కల గ్రామాల్లో వాల్‌పోస్టర్లు అతికించారు. తండ్రి ఆచూకీ తెలిస్తే 7893314233, 9908160081లకు ఫోన్ చేయాలని కోరారు.

పీఎల్‌ఎం మేళా విజయవంతం



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండలస్థాయి టీఎల్‌ఎం మేళా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బుధవారం దౌల్తాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఈఓ బండి నరసవ్వ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. జిల్లా సెక్టోరియల్ అధికారి రంగనాథ్ ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత 28 పాఠశాలల నుంచి ఒక్కో ఉపాధ్యాయుడు నాలుగు రకాల టీఎల్‌ఎం బోధనోపకరణాల చొప్పున టీఎల్‌ఎం మేళాలో ప్రదర్శించినట్లు తెలిపారు. దౌల్తాబాద్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రకాశం, ఇందుప్రియల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవరాజ్, రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్య ముదిరాజ్‌కు సన్మానం



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షులు, సామాజిక సేవకులు మేకల కనకయ్యకు మంగళవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవారత్న అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. బుధవారం మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బీఆర్ఎస్ పాతూరు గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు నర్సింలు ముదిరాజ్ ఆధ్వర్యంలో శాలువాతో అతన్ని సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, చింటు, స్వామి, శివ తదితరులున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



నవతెలంగాణ-చేర్యాల

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి బంగారు ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని పెద్దమ్మగడ్డ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి బంగారు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు,ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు సుంచు సంజయ్, రాజు,మల్లేష్, నితిన్ పాల్గొన్నారు.

శక్తి కేంద్రాలను బలోపేతం చేయాలి



నవతెలంగాణ-చిన్నకోడూరు

శక్తి కేంద్రాలను బలోపేతం చేయడానికి భారతీయ జనతా పార్టీ శ్రేణులు కృషి చేయాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో శక్తి కేంద్రం ఇన్చార్జిల సమావేశం బుధవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి, అసెంబ్లీ ఫలక్ ఇంచార్జ్ రాజేశ్వరరావు దేశ్ పాండే, అసెంబ్లీ కన్వీనర్ ఉపేందర్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శక్తి కేంద్రాలను బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో భాజపా గెలుపునకు కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పిట్ల పరుశురాములు, మండల ఇన్చార్జ్ తిరుపతి రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

బోధన అభ్యసన సామగ్రి మేళా ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్థానిక బాలుర ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బోధన అభ్యసన సామగ్రి మేళాను బుధవారం ఎంపీపీ నిర్మల, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల సిబ్బంది ఉత్తమ నూతన బోధన మేలకులు ప్రదర్శించారు. వారికి ఎంఈఓ పావని బహుమతులందజేశారు. తహసీల్దార్ విజయ ప్రకాశ్‌రావు, నోడల్ అధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-జహీరాబాద్
జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ గ్రామానికి చెందిన అంబమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నది. అయితే ఆర్థిక సాయం కోసం ఎంపీ బీబీ పాటిల్‌ను సంప్రదించగా.. వెంటనే స్పందించిన ఎంపీ ముఖ్య మంత్రి సహాయనిధి పథకం కింద రూ.2 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయిం చారు. కాగా బుధవారం రోజున తన కార్యా లయంలో బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అత్యవసర సమ యాల్లో పేదలకు ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్ద మనసుతో ఎల్‌ఓసీలు అందిస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులుషేక్ ఫరీద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, కోహిర్ ఎంపీటీసీ హన్నన్ జావేద్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ చంద్రారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం
బీఆర్ఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర యువత అధ్యక్షుడు, కుత్బుల్లాపూర్ ఏమ్మెల్సీ శంభీపూర్ రాజుకి పార్టీ జిల్లా సీనియర్ నాయ కులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి బుధవారం ఆయన నివాసంలో కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏమ్మెల్సీకి పుష్ప గుచ్చం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో శ్రీధర్‌రెడ్డి, జిల్లా కార్మిక నాయకులు వి.వరప్ర సాద్ రెడ్డి, రమణయ్య, రాజ్ గోపాల్, చంద్రారెడ్డి, చక్రపాణి, మోహన్ రెడ్డి, శేఖర్, లఖన్, రవితేజ, చిన్నా, దిగంబర్, ఆజమ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి జిల్లాస్థాయి పాలిటెక్నిక్ ఆటల పోటీలు

నవతెలంగాణ-జహీరాబాద్
నేటి(గురువారం) నుంచి జిల్లా స్థాయి అంతర్ పాలిటెక్నిక్ ఆటల పోటీలు ప్రారంభమవుతాయని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కుమారస్వామి తెలిపారు. ఉదయం 9 గంటలకు ఆర్జెడి పుల్లయ్య ఈ పోటీలను ప్రారంభిస్తారన్నారు. ఈ పోటీల్లో సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన 21 పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 250 మంది విద్యార్థులు 1080 మంది బాలి కలు వివిధ క్రీడల్లో పాల్గొంటారన్నారు. మహేంద్ర అండ్ మహేంద్ర జీఎం సుధా కర్ తదితరులు ప్రారంభోత్సవానికి హాజరవుతున్నారన్నారు. రెండ్రోజుల పాటు ఈపోటీలు ఉంటాయని.. 6న సాయంత్రం 3 గంటలకు ముగుస్తాయన్నారు.



యువతిని రక్షించిన కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం
కుటుంబ కలహాలతో బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఓ యువతి బుధవారం మాదవాని కుంట దగ్గర ఆత్మహత్యాయత్నానికి పాల్పడబోయింది. సమాచారం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు, సామాజిక వెత్త, మానవతావాది, బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి తన బృందంతో ఘటనా స్థలానికి చేరుకుని ఆ యువతితో మాట్లాడారు. కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి వారందరినీ తనసొంత కారులో తీసుకెళ్లి ఇంటిదగ్గర వదిలిపెట్టారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి యువతి ప్రాణాలను కాపాడిన కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డిని పలువురు అభినందించారు.



యాసంగి పంట వివరాల నమోదు తప్పనిసరి

నవతెలంగాణ-న్యాల్‌కల్
యాసంగి పంట వివరాలను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని హద్నూర్, ముంగి క్లస్టర్ ఏఈఓలు సాయిలు, షరీఫ్‌లు సూచించారు. బుధవారం మండలంలోని ఆయా రైతు వేదిక క్లస్టర్లలో హద్నూర్, ముంగి, రేజింతల్, చాల్కి గ్రామాలకు చెందిన రైతుల వివరాలు నమోదు చేశారు. రైతుల వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి ఆన్లైన్‌లో శనగ, కుసుమ, కూరగాయల పంటల వివరాలు నమోదు చేసుకుంటున్నారు. రేజింతల్ ఏఈవో సనిత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనుల పరిశీలన

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం
బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని బీరప్ప బస్తి 10వ వార్డ్‌లో ఎస్‌డిఎఫ్ నిధులతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రయినేజి పైప్ లైన్ పనులను బుధవారం బొల్లారం మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సిలర్ బి. శైలజ పుండరీకం, స్థానికులు పాల్గొన్నారు.



చకాచకా సాగుతున్న అంతర్గత సీసీరోడ్లు

నవతెలంగాణ-హత్నూర
మండలంలోని కొత్తగూడెం గ్రామంలో అంతర్గత సీసీరోడ్లు పనులు చురుగ్గా సాగుతున్నాయని సర్పంచ్ మాదవి లకావత్ రమేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గతంలో ఎప్పుడూ లేన టువంటి అనేక పథకాలను తీసుకువచ్చి.. రైతులభివృద్ధికి నిత్యం కృషి చేస్తు న్నారన్నారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరు అయిన రూ.20 లక్షలతో అంతర్గత సీసీరోడ్లు చకాచకా సాగుతు న్నాయన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా ఎప్పట ికప్పుడు పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహాయ సహకారాలతో మరిన్ని నిధులు మంజూ రు చేయిం చుకొని కొత్తగూడెం గ్రామాన్ని సకల సౌకర్యా లతో మరింత అభివృద్ధి చేస్తామ న్నారు. వార్డు సభ్యులు సహ దేవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచండి

నవతెలంగాణ-జిన్నారం
విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచాలంటూ ఉపాధ్యా యులకు జిన్నారం మండలం పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ సూచించారు. బుధవారం గడ్డపోతారంలో నిర్వహించిన జిన్నారం మండల ఉపాధ్యాయుల టీచింగ్ లెర్నింగ్ మెథడ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జిన్నారం మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ప్రదర్శనశాలను ఏర్పాటు చేసుకోవడం సంతోషదాయకమన్నారు. ఉపాధ్యాయుల టిఎల్ఎం ప్రదర్శన ప్రశంసనీయమన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థినీ విద్యా ర్థులు సైన్స్ పై మక్కువ పెంచుకునే విధంగా కొత్త కొత్త విషయాలపై అవగాహన, ఆసక్తి పెంచుకోవడానికి ఈ విధానం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఇన్చార్జి ఎంఈఓ విజయలక్ష్మి,గడ్డపోతారం ఎంపీటీసీ జానాబాయి, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

ఈనెల10 లోగా భూ సమీకరణ పూర్తి కావాలి



నవతెలంగాణ-సంగారెడ్డి
జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూ సమీకరణ (ల్యాండ్ పూలింగ్) ఈ నెల 10 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత ఆర్‌డిఓలు, తహసిల్దార్లకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రాజర్షి షా తో కలిసి రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లతో భూ సమీకరణ, హైవాల్యూ కాలనీస్, స్లే బిట్స్, జీఓ 59 దరఖా స్తులు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమీకరణ ఈనెల 10 లోగా పూర్తి చేసేలా ఆయా తాసిల్దార్లు శ్రద్ధ వహించాలని ఆదేశిం చారు. ఎలాంటి సమస్యలు లేకుండా భూ సమీకరణ పూర్తి కావాలని తెలిపారు. ఆయా మండలాల తహసిల్దార్లు నిర్దేశి త గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. జీవో 59 కింద వచ్చిన దరఖాస్తుల సమగ్ర నివేదికను అందించా ల న్నారు. సమీక్ష సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, రెవె న్యూ డివిజనల్ అధికారులు నగేష్, అం బదాస్, కలెక్టరేట్ ఏఓ మహిపాల్ రెడ్డి, ఆయా మండలాల తహసీల్దారులు పాల్గొన్నారు.

ట్రెసా క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి
కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా)సంగారెడ్డి జిల్లా క్యాలెండర్, డైరీని కలెక్టర్ డాక్టర్ శరత్ బుధవారం ఆవిష్క రించారు. రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది ప్రజలకు చేరువై మరిన్ని మెరు గైన సేవలు అందించా లన్నారు. అందరి సమన్వయంతో జిల్లాను అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేద్దామ న్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెల్ల డంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు నగేష్, అంబదాస్, తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసి యేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మ రాములు, కార్య దర్శి మహిపాల్‌రెడ్డి, అన్ని డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ





నవతెలంగాణ-ఐడిఏబొల్లారం
బీఆర్ఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మె ల్సీ శంభూపూర్ రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువె త్తుతున్నాయి. జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవిందర్ రెడ్డిలు ఆయన్ను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి, సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జిన్నారం : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా శాసనమండలి సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు శంభిపూర్ రాజు జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకొని బీఆర్ఎస్ రాష్ట్ర నేత, జిన్నారం వెంకటేశం గౌడ్ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వెంకటేశం గౌడ్ బృందం శంబిపూర్ రాజును ఆత్మీయంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. కాగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు వెంకటేష్ గౌడ్‌ను ఆత్మీయంగా పలకరిం చారు. జిన్నారం వెంకటేషం గౌడ్‌తో పాటు నర్సింగ్ రావు, నిఖిల్ గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ వైద్యశాలను పరిశీలించిన కాయకల్ప బృందం



నవతెలంగాణ-జహీరాబాద్
జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలను కాయకల్ప బృం దం సభ్యులు బుధవారం పరిశీలించారు. డాక్టర్ త్రిలోక్, డాక్టర్ రేష్మ సిబ్బంది శారద, కృష్ణ ప్రసాద్‌ల బృందం ఉదయం 9 గంటల నుంచి వైద్యశాలలోని వివిధ రంగాలకు చెందిన శాఖలను విరివిగా పరిశీలించారు. ప్రధానంగా పారి శుధ్యం ప్రసూతి శాలలో తీసుకుంటున్న చర్యలు, ఆపరేషన్ థియేటర్ నిర్వాహణ, రోగులకు అందిస్తున్న సేవలు, నిబం ధన అనుసారం వైద్యశాలలో అమలుపరుస్తున్న మెనూ అంశాలను పరిశీలించారు. నివేదికను ఉన్నత అధికారులకు అందిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యశాల సుప్రిండెంట్ డాక్టర్ శేషు, వైద్యురాలు డాక్ట ర్ కిరణ్మయి సిబ్బంది సుధాకర్ గౌడ్, వెంకట్ పాల్గొన్నారు.

ఆలుగడ్డ సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన



నవతెలంగాణ-జహీరాబాద్
ఆలుగడ్డ సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు ఏఈఓ ప్రదీప్ బుధవారం అవగాహన కల్పించారు. జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రంజోల్‌లో ఆలుగడ్డ పంట పొలాలు, పలు యాజమాన్య పద్ధతుల గురి ంచి వివరించారు. ఆలుగడ్డ విత్తిన తర్వాత 40కిలోల, 50 రోజులకు 20కిలోల యూరియా, 30కిలోల మ్యూరెట్ అఫ్ పొటాష్ పైపాటుగా వేయాలన్నారు. 30రోజుల తర్వాత 2 నుంచి మూడుసార్లు మట్టిని ఎగతోయాలన్నారు. లేదంటే దుంపల పై సూర్యరశ్మి పడి గడ్డలు ఆకుపచ్చ రంగులోకి మారి నష్టం వాటిల్లుతుందన్నారు. చెల్క నేలల్లో 4నుంచి 5రోజులకు నీటి తడులు ఇవ్వాలన్నారు. ఆకుమాడు తెగు లుతో నల్లని మచ్చలు ఏర్పడి తీవ్ర స్థాయిలో మొక్క మొత్తం ఎండి పోతుందని.. దీని నివారణకు జినెబ్ 2గ్రాములు లేదా క్లోరోతాలోనిల్ 2మీ.లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయా లన్నారు. 30రోజుల తర్వాత నుంచి ప్రతీ 8రోజులకు ఒక సారి 5నుంచి 6దఫాలు పిచికారి చేయాలన్నారు. ఆకుపచ్చ పురుగు నివారణకు ప్రోఫినో ఫాస్ 2మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు లు డైమండ్ షఫి, గుడ్డు, ఫిరోజ్, మహేశ్ యాదవ్, ఎసప్ప, మక్బూల్ అహ్మెద్ తదితరులు ఉన్నారు..

పట్టాలున్నవారికి పొజిషన్ చూపాలి

- తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-అమీన్‌పూర్
మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో గల 381 సర్వే నెంబర్‌లో పట్టాలున్నవారికి పొజిషన్ చూపించాలని పట్టాదారులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అమీన్‌పూర్ తహసి ల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. సుల్తాన్‌పూర్ గ్రామంలో అనేక మంది ఇల్లు లేని పేదలు ఉన్నారన్నారు. వారికి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో గతంలో పట్టాలిచ్చిన ఇల్లు కట్టుకో లేదని, ప్రస్తుతం పిల్లలు పెద్ద కావడంతో నివాసానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాగా గత రెండేండ్లుగా పొజిషన్ కోసం అధికారులను సంప్రదించగా వారు సాను కూలంగా స్పందించినప్పటికీ.. పట్టాదారులు పొజిషన్ మీదికి వెళ్లినప్పుడు రెవెన్యూ వాళ్ల బెదిరింపులకు గురి చేస్తు న్నారన్నారు. పేదల భూములు, ప్రభుత్వ భూములు కబ్జా దారుల వల్ల అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. సుల్తాన్పూర్ గ్రామంలో అసైన్మెంట్ భూములు, ప్రభుత్వ భూములు, చెరువులు,కుంటలు, కాలువలు ఇతర అనేక రకాల భూములు కబ్జాకు గురి అయ్యాయని అన్నారు. సర్వే నెంబరు 381 కూడా అలాంటి పరిస్థితి రాకుండా గతంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాల ఆధారంగా వారికి పొజిషన్ చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. పార్టీ గ్రామ నాయకులు అంకగళ్ల యాదయ్య, మాజీ వార్డు మెంబర్ సంపూర్ణ, పట్టాదారులు మన్నే బాలమని కలమ్మ రాణమ్మ , పుష్పమ్మ రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజు శిక్షణా శిబిరంలో సంజీవరెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్
హైదరాబాద్‌లోని ఐడియాలోజి కేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఒక్కరోజు శిక్షణా శిబిరంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.పట్లో ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధరణీ, హత్ సే హత్ జోడో, ఎన్నికల నిబంధనలు, నియమావళి, మీడి యా రిలేషన్స్, వివిధ అంశాలపై శిక్షణ నిర్వహించారు.

పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లకు అండగా కల్యాణ లక్ష్మి



నవతెలంగాణ-జహీరాబాద్
పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. పట్టణంలోని వాసవి కళ్యాణ మంట పంలో జహీరాబాద్ పట్టణం, మండలానికి చెందిన 253 మంది లబ్ధిదారులకు రూ.2, 53,29,349 విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారాక్ చెక్కులను బుధవారం అంద జేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలోఎమ్మెల్యే మాట్లా డుతూ.. నిరుపేదలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా ఆదుకుంటున్నదన్నారు. అన్ని వర్గాల వారికి అండగా ఉండేం దుకే రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలు తీసు కువచ్చిందన్నారు. ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, బీఆర్ ఎస్ మండలాధ్యక్షులు ఎంజి రాములు, పట్టణ ప్రధాన కార్య దర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ మంకల్ సుభాష్, నర్సింలు, మురళి కృష్ణగౌడ్, మొహమ్మద్ తంజీం, చందు, మాజీ జెడ్పీటీసీ మనేమ్మ, సీనియర్ నాయకులు వైద్యనాత్, ఇజ్రాయిల్ బాబీ, మాజీ కౌన్సిలర్‌లు తదితరులు ఉన్నారు.

మూడువేల ఎకరాలకు సాగునీటి విడుదల



నవతెలంగాణ-జోగిపేట
రైతులకు యాసంగి పంట కోసం 3 వేల ఎకరాలకు తాలెల్మ శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి ఎత్తిపోతల పథకం ద్వారా స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశానుసారం సాగు నీటిని విడుదల చేసినట్టు లిఫ్ట్ కమిటీ చైర్మెన్ లింగా గౌడ్ అన్నారు. బుధవారంమోటార్లు ప్రారంభించి లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. లిఫ్ట్ ద్వారా సాయిపేట, గడ్డిపెద్దాపూర్ ఫీడర్ ఛానల్ ద్వారా నీరందుతాయన్నారు. లిఫ్ట్ ద్వారా 34 చెరు వులను నింపి, రైతుల పంటలకు నీటిని అందిస్తా మన్నారు. సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ద్వారా అందోల్ నియోజకవర్గం నీటితో సస్యశ్యామలం అవుతుం ద న్నారు. రైతుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. ఇరిగేషన్ డిఈ శ్రీనాథ్, ఏఈ విజయసా గర్, సాయిపేట సర్పంచ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రోడ్లు

- పట్టించుకోని అధికారులు, పాలకులు



నవతెలంగాణ-న్యాల్‌కల్
మండలంలోని మెటల్‌కుంట నుంచి బసంతపూర్, కల్‌బెమాల్ వరకు గల రోడ్లు పూర్తిగా దెబ్బతిని ప్రమా దకరంగా మారాయి. గుంతలు, పగుళ్ల ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ రోడ్డు గుండా నాలుగు గ్రామాల ప్రజలు ప్రయాణిస్తారని స్థానికులు చెబు తున్నారు. ఈ రోడ్డు ద్వారానే విద్యార్థులు, వ్యాపారస్తులు జహీరాబాద్‌కు వెళ్తుంటారు. కాగా రోడ్డుపై అడుక్కో గుంత పడడంతో.. వాహన దారులు ప్రాణాలను అరచేతిలో పెట ్టుకుని ప్రయాణాలు సాగిస్తున్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణించే రోడ్డు ఇంత అధ్వానంగా తయారైనా.. అధికా రులు గానీ, పాలకులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే కష్టంగా ఉన్నదని వాపోయారు. ఇప్ప టికే పలు ప్రమాదాలు జరిగి.. ఎంతోమంది గాయాల పాలు అయ్యారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని నాలుగు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


సావిత్రీబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి
సంఘసంస్కర్త, సామాజిక ఉద్యమకారిణి, దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా సంగారెడ్డిలోని సాహితి స్కూల్లో సంక్షేమ కళాశాల హాస్టల్ విద్యార్థిణులకు కేవీపీఎస్ ఆధ్వ ర్యంలో శ్రీ బాలాజీ మెడికవర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థినిల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతి మేల మానిక్ మాట్లాడుతూ.. దేశంలోనే తొలి మహిళా ఉపా ధ్యాయురాలుగా, బాలికల చదువు కోసం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సావిత్రి బాయి పూలే అహర్నిశలు కృషి చేసిందన్నారు. ఆమె పుట్టినరోజు అయితేన జనవరి 3ను దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిం చాల న్నారు. కాగా నేడు అట్టడుగు వర్గాల ప్రజలకు, అగ్రవర్ణాల పేదలకు, మహిళలకు చదువుకు దూరం చేయాలనే ఆలో చనతో బీజేపీ ప్రభుత్వం నూతన విద్యా విధానం తీసుకొ చ్చిందన్నారు. దేశంలో నేటికీ 64 శాతం మాత్రమే అక్షరా స్యత ఉందన్నారు. నాడు పులే దంపతులు అట్టడుగు వర్గాల ప్రజలకు సదువు అందించకపోతే దేశంలో మెజార్టీ ప్రజలకు ఏ హక్కులు ఉండేవి కావన్నారు. శ్రీ బాలాజీ మెడికవర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. విజ్ఞానంతోనే సమాజం అభివృద్ధి వైపు నడుస్తుందని అందుకు చదువు ముఖ్య మన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న కేవీపీఎస్‌ను అభినందించారు. యూటీఎఫ్ రాష్ట్ర నాయ కురాలు జ్ఞానమంజరి మాట్లాడుతూ.. విద్యపట్ల పాలకులు వివక్ష పాటిస్తున్నారని.. దీంతో పేదలకు బాలికలకు విద్య అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ఎఎస్‌డబ్ల్యూఓ శంకర్, డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ పట్టుదలతో చదవాలని క్రమశిక్షణగా ఉన్నప్పుడే అనుకున్నది సాధిస్తారన్నారు. హాస్టల్ వార్డెన్స్ మాధవి, కవిత, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యు లు దాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు రమ్య, ఉపాధ్యక్షులు మహేష్, ఎస్ఎస్టి జిల్లా ఉపాధ్యక్షులు బస్వరాజ్ ఓయూ జేఏసి నాయకులు భానుతేజ, సామాజిక ఉద్యమ నాయ కులు సురేష్, ఎస్సి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరి సురేష్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో

- మెటల్‌కుంటలో తీవ్ర విద్యుత్ సమస్య
- సరఫరా సరిగ్గా లేక.. మాటిమాటికీ నిలిచిపోతున్న వైనం
- పట్టించుకోనని విద్యుత్ అధికారులు




నవతెలంగాణ-న్యాల్‌కల్
స్వచ్ఛమైన విద్యుత్ సరఫరాతో ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. విద్యుత్ అధికా రుల నిర్లక్ష్యం కారణంగా పలు గ్రామాల్లో మాటిమాటికీ విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నది. మండలంలోని మెటల్ కుంటలో ఈ సమస్యే కొన్ని రోజులుగా వేధిస్తున్నది. గ్రామం లో కరెంటు ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు పోతుందో అర్థం కాని దుస్థితి నెలకొన్నదని గ్రామస్తులు వాపోతున్నారు. అం తేకాకుండా గ్రామంలో బీసీ కాలనీ దగ్గర రోడ్డుపైనే విద్యుత్ నియంత్రిక ఉన్నదని.. కనీసం దానిచుట్టూ రక్షణ కంచె కూ డా ఏర్పాటు చేయలేదని మండిపడుతున్నారు. దీని కితోడు ఎప్పుడో ఒక్కసారి వచ్చే ఈ కరెంటుకు కూడా అధి కంగా బిల్లులు వస్తున్నాయని.. దీంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా అధికా రులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

క్రాంతి జ్యోతి.. సావిత్రీబాయి ఫూలే



నవతెలంగాణ-అమీన్‌పూర్
అమీన్‌పూర్ ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఆడ పిల్లలు చదువుకోవడం అనేది అత్యంత సాధారణ విషయం అయింది. కానీ 150 ఏళ్ల క్రితం దేశంలో ఆడపిల్లలపై అనేక ఆంక్షలు ఉండేవని.. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఆ పరిస్థితులే కన్పిస్తున్నాయన్నారు. సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మంచివక్త, కులం, పితృస్వామ్యంపై కలం యుద్ధం నడిపిన కవయిత్రి, యుక్తవయసులోనే తన సౌఖ్యాలను వదులుకొని శూద్రులకు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవి అని కొనియాడారు. అందరూ చదవాలి, అందరూ సమా నంగా బతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి అన్నారు. ఆమె ఆశయ సాధ నకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు సునీత, లలిత, సుజాత, మల్లేశ్వరి, లావణ్య, లయ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఉద్యోగుల సమస్యను వెంటనే పరిష్కరించాలి

టీఎస్ఎస్‌పీడీసీఎల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి రవీంద్రప్రసాద్



నవతెలంగాణ-మెదక్‌టౌన్

చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ఎస్‌పీడీసీఎల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి గుడాల రవీంద్రప్రసాద్ పేర్కొన్నారు. టీఎస్ఎస్‌పీడీసీఎల్ పిలుపు మేరకు బుధవారం విద్యుత్ శాఖ మెదక్ జిల్లా ఎస్ఈ జానకిరాములుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు పీఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, ఆర్టీజన్ పర్సనల్ పే బేసిక్‌లో కలిపి పీఆర్‌సి ఇవ్వాలని, ఆర్టీజన్ ఉద్యోగుల విలీన తేదిని పరిగణలోకి తీసుకుని ప్రమోషన్లను ఇవ్వాలంటూ పన్నెండు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్-ఎస్‌పీడీసీఎల్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బి. చంద్రబానప్ప, జిల్లా జాయింట్ సెక్రటరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కార్మికుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

మత్స్య కార్మికుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సాపూర్ నియోజక వర్గంలోని 8 మత్స్య కార్మిక సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని చేరిలా అంగన్వాడి కేంద్రంలో బుధవారం అంగన్వాడి టీచర్లు దేవలత లక్ష్మిల తో కలిసి స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మి డాక్టర్ శిరీషలు గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు అనంతరం సర్పంచ్ భాగ్యలక్ష్మి మాట్లాడారు అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని అంగన్వాడి కేంద్రంలోనే భుజించాలని సూచించారు. డాక్టర్ శిరీష మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో అందించే అదనపు ఆహారంతో పాటు మీ ఇంటి వద్ద మంచి ఆకుకూరలు మాంసం కృతులు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఐరన్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలన్నారు. ప్రతి నెల హెల్త్ చెకప్ చేయించుకోవాలన్నారు. అన్ని ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ పండంటి బిడ్డలకు జన్మనివ్వాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్రవంతి, ఆశ మంజుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం గర్భిణీలు మహిళలు పాల్గొన్నారు

వాడి ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

వాడి ఎంపీటీసీ భోజన్నగారి జ్యోతి సిద్ధిరెడ్డి తల్లి ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పరామర్శించారు. హావేలి ఘనపూర్ మండలం వాడి గ్రామంలో జరిగిన వాడి ఎంపీటీసీ బోజన్నగారి సిద్ది రెడ్డిగారి మాతృమూర్తి బోజన్నగారి బాలమ్మ దశదిన కర్మ కు ఆయన హాజరై నివాళులు అర్పించారు .సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వెంట ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, సర్పంచులు దేవగౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నార్ల సాయిలు, సాయ గౌడ్, కొంపల్లి సుభాష్ రెడ్డి, భిక్ష పతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్ రావు, మాజీ ఎంపీటీసీ కిష్టాగౌడ్, ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి,పార్టీ యువ నాయకులు స్వామి నాయక్, ప్రశాంత్‌లు, నాయకులు ఉన్నారు.

ఎస్ఐకు 'పిట్టవాలిన చెట్టు' పుస్తకం అందజేత



నవతెలంగాణ-చిన్నశంకరంపేట

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం 'పిట్ట వాలిన చెట్టు' పుస్తకాన్ని సీనియర్ జర్నలిస్ట్ చంద్రంగౌడ్ ఎస్ఐకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో చెరువులు అభివృద్ధి, ప్రకృతి వనరులను సద్వినియోగం చేసుకున్న తీరుపై సీనియర్ జర్నలిస్ట్ వర్దేల్లి వెంకటేశ్వర్లు రచనలో వచ్చిన "పిట్టవాలిన చెట్టు" పుస్తకాన్ని ఎస్ఐ సుభాష్ గౌడ్ అందించారు. ఈ పుస్తకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందిన చెరువులతో పాటు తెలంగాణ అస్తిత్వం కన్పిస్తోందని, ప్రతి ఒక్కరు తెలంగాణ చరిత్రను తెలుసుకునేల 'పిట్టవాలిన చెట్టు' పుస్తకం ఉందని చంద్రంగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నరేందర్, కృష్ణ గౌడ్, అంజాగౌడ్, రవీందర్ తదితరులు ఉన్నారు.

గొడవ పడి రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-కౌడిపల్లి

వ్యవసాయ భూమి సరిహద్దుల కోసం పాలివారితో గొడవ పడి రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కౌడిపల్లి మండలం లింగంపల్లిలో బుధవారం జరిగింది. కుటుంబీకుల కథనం ప్రకారం లింగంపల్లికి చెందిన బచ్చలి డాకయ్య (50)కు గత కొన్ని రోజులుగా పాలివారికి మధ్య వ్యవసాయ భూమి సరిహద్దుల విషయంలో గొడవలు తలెత్తి కుటుంబ సభ్యులతో బాధపడేవాడు. మంగళవారం సాయంత్రం పొలం వద్దకు వెళ్లి వస్తానని ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా పడిపోయి ఉన్నాడు. వెంటనే పక్కనే ఉన్న పురుగుల మందు డబ్బాను గమనించి పురుగుల మందు తాగి పడి ఉన్నాడన్న విషయం తెలుసుకొని నర్సాపూర్ ఆస్పత్రికి తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి బర్త్ డే సీడీ క్యాసెట్ విడుదల



నవతెలంగాణ-నిజాంపేట

జనవరి 6వ తేదిన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని అందె కొండల్ రెడ్డి సహకారంతో పద్మాదేవేందర్ రెడ్డి బర్త్ డే పాటల సీడీ క్యాసెట్లు హైదరాబాదులోని ఆమె స్వగృహంలో రిలీజ్ చేశారు. వల్లపు స్వామి రచించి పాడిన పద్మక్క బర్త్‌డే సాంగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి మాట్లాడుతూ . గతంలో ఎమ్మెల్యేలు గెలిచి మెదక్ అభివృద్ధి ని పట్టించుకోలేదని, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి గెలిచిన తర్వాత మెదక్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన కొనియాడారు. సంగు స్వామి, లక్ష్మీ నరసింహులు, రంజిత్ గౌడ్, మావురం రాజులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం

పైతర సర్పంచ్ సంతోష ఎల్లేశం



నవతెలంగాణ- కొల్చారం

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం లాంటివని, వీటిని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని పైతర గ్రామ సర్పంచ్ వెలమకన్నె సంతోష ఎల్లేశం, ఎంపీటీసీ ఆరట్ల ఎల్లయ్యలు అన్నారు. బుధవారం మండలంలోని పైతర గ్రామంలో హైదరాబాద్ సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మంది రోగులకు గుండె, కంటి, దంత, షుగర్, బీపీ, గర్భ, చర్మ సంబంధిత వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సర్పంచ్ సంతోష ఎల్లేశం, ఎంపీటీసీ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

ఇరువురి కుటుంబ సభ్యులను కోల్పోయిన పార్టీ కార్యకర్తలను మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పరామర్శించారు, మండలంలోని రుద్రారం గ్రామానిక చెందిన టీఆర్ఎస్ కార్యకర్త. గౌస్ తల్లి ఇటీవల మరణించారు. చందంపేట గ్రామానికి చెందిన గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శెరుస్వామి తండ్రి మరణించారు. వారి కుటుంబ సభ్యులను బుధవారం మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పరామర్శించారు వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఇరువురి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్వారి రాజు, తాటికొండ స్వామి రాజ్, పూలపల్లి యాదగిరి, మంచాల లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిలకు అడ్డాగా రైతు వేదికలు

- కూచారం రైతువేదికలో మీటర్ బోర్డులు ధ్వంసం





నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర రైతుల సంక్షేమం, రైతు సభలు సమావేశాల కోసం నిర్మించిన రైతు వేదికలతు ఆకతాయిలు తాగుబోతులకు అడ్డాలుగా మారాయి. రైతు వేదికల వద్ద నిఘా లేకపోవడంతో రాత్రయితే చాలు ఆకతాయిలతో నిండిపోతుంది. గ్రామానికి దూరంగా ఉండడంతో ఆకతాయిలు చోరీలు, ధ్వంసాలకు పాల్పడుతున్నారు. మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో నిర్మించిన రైతు వేదికలో మంగళవారం రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని ఆకతాయిలు రైతు వేదిక తాళం పగుల గొట్టి అందులో ఉన్న విద్యుత్ మీటర్‌తో పాటు, స్విచ్‌లు, విద్యుత్ బోర్డులను ధ్వంసం చేశారు. అలాగే రైతు వేదిక వద్ద కాపలా లేకపోవడంతో రాత్రయితే చాలు తాగుబోతులకు అడ్డాగా మారింది. రైతు వేదిక చుట్టూ ఎక్కడ చూసినా బీరు, మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. బుధవారం ఉదయం ఏఈవో నరేందర్‌గౌడ్ రైతు వేదిక వద్దకు వెళ్లడంతో తాళం పగులగొట్టబడి ఉంది. రైతు వేదికలో విద్యుత్ పరికరాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్టు తెలిపారు. వెంటనే గ్రామ సర్పంచ్ జక్కిడి నరేందర్‌రెడ్డి (బుల్లెట్‌రాజు)కు సమాచారమివ్వడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా గ్రామాలకు దూరంగా ఉన్న రైతు వేదికల వద్ద కాపలా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వడం సంతోషకరం

- మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

జర్నలిస్టులకు సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ హెూప్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో హెల్త్ కార్డులు ఇవ్వడం ఎంతో సంతోషించదగ్గ విషయమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని సునీతా రెడ్డి నివాసంలో సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ, హెూప్ న్యూరో మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో హత్నూర మండలానికి చెందిన జర్నలిస్టులకు సునీతా రెడ్డి చేతుల మీదుగా హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నందున హెల్త్ కార్డ్స్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడంతో పాటు ఆరోగ్య సమస్యలు వస్తే పూర్తిస్థాయిలో ఉచిత వైద్యం అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని ఈ సందర్భంగా సూచించారు. హెూప్ న్యూరో మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రతినిధులు శంకర్, కృష్ణమూర్తిలు మాట్లాడుతూ సేవ చేయాలనే దృక్పథంతో జర్నలిస్టుల వైద్య ఖర్చులు 50% డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. టీఆర్ఎస్ కేవీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులకు హెల్త్ ప్రాబ్లమ్స్ ఉంటే ఈ హాస్పిటల్‌లో 50% డిస్కౌంట్తో వైద్యం అందించడంపై హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 100 సార్లు రక్తదానం చేసిన ఇంద్ర శేఖర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు రాజేందర్, రామచంద్ర రెడ్డి, మన్నె రమేష్, సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పన్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

గర్ల్స్ కాలేజ్ సమస్యలు పట్టించుకునే వారెవరు?

- వాంతులు, విష జ్వరాలతో విద్యార్థులు
- వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోని అధికారులు
- ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్





నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల చుట్టూ డ్రైనేజీ ఉండడం వల్ల పందులు సంచరించడంతో దుర్వాసన రావడం వల్ల కాలేజీ విద్యార్థులు వాంతులు చేసుకుంటున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్ అన్నారు. ఆ మురికి కాలువలో పంది చనిపోవడం వల్ల కాలేజీ మొత్తం కూడా దుర్వాసనతో నిండిపోవడంతో విద్యార్థులు, టీచర్లు ఇబ్బంది పడుతున్నారు. అలాగే కాలేజీలో రాత్రి వేళలో అక్కడి పరిసర ప్రాంత వ్యక్తులు మలవిసర్జన చేస్తున్నారని తెలిపారు. ప్రహరీ గోడ లేకపోవడం వల్ల కొంతమంది మద్యం సేవిస్తున్నారన్నారు. దీనివల్ల విద్యార్థులు కాలేజీకి వెళ్లాలంటేనే జంకుతున్నారన్నారు. పలుమార్లు అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి నాలుగు నెలలవుతున్నా ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మున్సిపల్ కమిషనర్‌కు చెప్పినా వినిపించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కళాశాల సమస్యలను తీర్చాలని విద్యార్థులు వేడుకుంటున్నారన్నారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.

మైనారిటీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ కమీషనర్ మోహన్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీలు, సిక్కులు, పార్సీలు, బౌద్దులు, జైనులకు మైనారిటీ కార్పోరేషన్ ద్వార రుణాలను అందిస్తుందని మున్సిపల్ పరిధిలోని లబ్దిదారులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తూప్రాన్ మున్సిపల్ కమీషనర్ మోహన్ సూచించారు. బుధవారం రోజు మున్సిపల్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ 2023-24 సంవత్సరానికిగాను రుణాలను రెండు రకాల కేటగిరీలుగా విడుదల చేసినట్టు తెలిపారు. కేటగిరి 1 ప్రకారం రుణం లక్ష వరకు ఉండగా 2 యూనిట్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకు 80 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. అదే విదంగా రెండో కేటగిరి ప్రకారం రెండు లక్షలకు ఒక యూనిట్ ఉండగా 70 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. మైనారిటీ కార్పోరేషన్‌లోన్ 2023-24 సంవత్సరానికిగాను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని దరఖాస్తును మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని కమిషనర్ మోహన్ తెలిపారు.

పందుల పెంపకం దారులకు నోటీసులు జారీ

- మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో పందుల బెడద ఎక్కువగా ఉన్నందున, వాటి వలన వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, వాటిని జనావాసాలకు దూరంగా తరలించాలని పందుల పెంపకం దారులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. బుధవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నర్సాపూర్ మున్సిపల్ పాలకవర్గం తీర్మానం మేరకు జనావాసాలకు దూరంగా పందులను తరలించాలని పెంపకం దారులకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. గడువు లోపల పట్టణంలో సంచరించు పందులను తరలించకపోతే, పురపాలక సంఘం ఆధ్వర్యంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

దండులపల్లి వద్ద ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి వద్ద జాతీయ రహదారిపై రోడ్డు విస్తరణ చేపట్టారని దాంతో ఎలాంటి ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు లేక వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నట్టు మండల బీజేపి యువమోర్చా మండల అధ్యక్షులు నాయకుని బాలక్రిష్ణ తెలిపారు. బుధవారం రోజు టోల్ ప్లాజా వద్ద గల ఎన్‌హెచ్ఏఐ అధికారులకు వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండుపల్లి క్రాసింగ్ వద్ద హైవే రోడ్డు విస్తరణ పనులు చేపట్టారని తెలిపారు. అయినప్పటికి అక్కడ ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయలేదన్నారు. దాంతో వాహన దారులు తరుచూ ప్రమాదాలకు గురౌతున్నారని వెంటనే అక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రోడ్డు మధ్యలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేస్తే రాత్రి సమయంలో వాహదారులకు అనువుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చాపల విజయ్‌ముదిరాజ్, మండల ప్రదాన కార్యదర్శి వెంకటేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు కొల్తూరి నరేష్‌గౌడ్, ఓబీసీ అధ్యక్షులు హరిబాబు గౌడ్, నాయకులు గోవర్ధన్‌గౌడ్, రితీష్‌ముదిరాజ్, నాగరాజుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని బోయిన్ పల్లిలోని ఓ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణానికి చెందిన ఇస్మాయిల్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఇస్మాయిల్‌కు సీఎం సహాయ నిధి కింద రూ.60 వేలు మంజూరు అయ్యాయి. మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి చేతుల మీదుగా బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కును ఇస్మాయిల్ భార్యకు అందజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.


టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం టీపీటీఎఫ్ ఉపాధ్యాయ క్యాలెండర్‌ను ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆవిష్కరించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలవి ఉన్నా ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాల పోచయ్య, ప్రధాన కార్యదర్శి సింహం, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ రమేష్, ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు శశిధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు విట్టల్ రెడ్డి, రాములు, ధనుంజయ్, సుధాకర్ రెడ్డి, రాథోడ్, బక్కప్ప, శ్రీనివాస్ ,జ్యోత్స్న, మమత, జ్యోతిర్మయి, నవిత, సత్యనారాయణ, దామోదర్, నరోత్తం రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-రేగోడు

2023కు సంబంధించిన పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను బుధవారం పీఆర్‌టీయూ సంఘం వారు రేగోడు ఎంఈఓ కార్యాలయం వద్ద క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు అంజిబాబు మాట్లాడుతూ ఈ సంవత్సరంలోనైనా ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి నరసింహారెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లిలో ఉన్న శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బుధవారం శివసత్తుల ఆట పాటలు, పోతరాజుల విన్యాసాల మధ్య గంగకు వెళ్లే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెరగాలి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించి విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంచాలనే లక్ష్యంతో సాయంత్రం తరగతులను చేపడుతున్నట్టు మెదక్ డీఈవో రమేష్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం పర్కిబండ జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో చేపడుతున్న పదవ తరగతి సాయంత్రం క్లాసులను బుధవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. తెలుగు, ఇంగ్లీష్, జీవ శాస్త్రం సబ్జెక్టులలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని, వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలన్నారు. అందుకు పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నట్టు తెలిపారు. ఈ సారి పదవ తరగతిలో 11 ప్రశ్నా పత్రాలకు బదులుగా 6 ప్రశ్నా పత్రాలు మాత్రమే ఉంటాయన్నారు. విద్యార్థులు సాయంత్రం తరగతులను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

విద్యార్థులు చిన్ననాటి నుండే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని మనోహరాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని రామాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో సైబర్ జాగ్ రూక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లోన్ ఆఫ్ నేరాలు, కేవైసి నేరాలు, కస్టమర్ కేర్ నేరాలు, ఆన్‌లైన్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా మీకు బ్యాంకు రుణం మంజూరైందని ఫోన్‌లు చేస్తారని, అలాగే కస్టమర్ కేర్ నుంచి మాట్లాడుతున్నాం, మీకు ఓటీపీ వస్తుంది చెప్పాలంటూ ఫోన్‌లు చేస్తారని అలాంటి ఫోన్‌లను నమ్మవద్దని తెలిపారు. ఆన్‌లైన్‌లో కూడా మోసాలకు పాల్పడతారని అలాంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకు ఖాతాను మార్చాలని కేవైసి చేసుకోవాలని చెప్పి మోసాలకు పాల్పడతారన్నారు. కానీ బ్యాంకు వారు కాకుండా ఇతర మోసాలకు పాల్పడే వారు ఫేక్ ఫోన్లు చేస్తారన్నారు. అలాంటి వారిపై అవగాహన కలిగి ఉండి ఎవరికి ఎలాంటి ఓటీపిలను చెప్పవద్దని సూచించారు. విద్యార్థి దశ నుంచే సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ సందీప్‌రెడ్డి సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తూకంలో గోడౌన్ అధికారుల అవకతవకలు



నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీడీఎస్ బియ్యం దారిద్రం రేఖకు దిగువన ఉన్నవారికి పంపిణీ చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క మనిషికి ఆరు కిలోల చొప్పున రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నది. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలోకి బియ్యం బస్తాలను రామాయంపేట గోడౌన్ అధికారులు బియ్యం బస్తాలను తక్కువగా తూకం చేసి వేస్తున్నారని నిజాంపేట రేషన్ దుకాణ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదాంలో నుంచి ప్రతి ఒక బస్తా 49 కిలోల చొప్పున లెక్క కట్టి వేస్తున్నారు. కానీ రేషన్ దుకాణ డీలర్లు ఆ బస్తాలను నిజాంపేట రేషన్ షాపులలో తూకం చేస్తే 35 కిలోలు, 39 కిలోల చొప్పున వస్తున్నాయని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామయంపేట గోదాంలో నుంచి రేషన్ షాప్ డీలర్లకు బియ్యం బస్తాలను సరిగ్గా తూకం చేయకుండానే పంపిణీ చేస్తున్నారని రామాయంపేట గోదాం అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని నిజాంపేట మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే జిల్లా సివిల్ సప్లై అధికారులు స్పందించి రామాయంపేట సివిల్ సప్లై గోదాం అధికారులపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని నిజాంపేట ప్రజలు కోరుతున్నారు.

నర్సాపూర్ నుంచి గోమారం పాలిటెక్నిక్ కళాశాలకు బస్సు సౌకర్యం : డీఎం రవీందర్



నవతెలంగాణ-నర్సాపూర్ : విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నర్సాపూర్ నుంచి గోమారం పాలిటెక్నిక్ కళాశాల వరకు బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని నర్సాపూర్ బస్ డిపో డీఎం రవీందర్ అన్నారు. బుధవారం గోమారం పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమారం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల సౌకర్యార్థం నర్సాపూర్ నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని రీజినల్ మేనేజర్‌ను కోరగా వెంటనే స్పందించిన ఆయన మెదక్ డిపో మేనేజర్‌ను గోమారం పాలిటెక్నిక్ కళాశాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో మెదక్ డిపో మేనేజర్ సూచన మేరకు గోమారం పాలిటెక్నిక్ కళాశాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బస్సు సౌకర్యం కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు రీజినల్ మేనేజర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



చిన్న సమోసాలో చిట్టెలుక



నవతెలంగాణ -సిద్దిపేటరూరల్:
ఓ హెూటల్‌లో కొనుగోలుదారుడు కొన్న సమోసాలో చనిపోయిన చిట్టెలుక బయటపడ్డ ఘటన రాఘవాపూర్‌లో బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే... ఆ గ్రామానికి చెందిన అధికం వెంకటస్వామి హెూటల్‌లో సమోసాలు కొనుగోలు చేశాడు. తింటున్న క్రమంలో సమోసాలో చనిపోయిన ఎలుక వచ్చింది. దీంతో వినియోగదారుడు హెూటల్ నిర్వాహకుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న వినియోగదారులు గొడవకు దిగడంతో నిర్వాహకుడు మళ్లీ ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూసుకుంటానని చెప్పడంతో గొడవ సర్దుమణిగింది. అప్పటికే 130 వరకు సమోసాలు అమ్మినట్లు నిర్వాహకుడు తెలిపారు. అప్పటికే సమోసా తిన్న వారి పరిస్థితి ఏమిటో అని అయోమయంలో ఉన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన రాజుగోపాల్



నవ తెలంగాణ-రాయపోల్
రాయపోల్ మండలంలోని రాంసాగర్, రాయపోల్ గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించారు సీనియర్ జర్నలిస్ట్, బీజేపీ నాయకులు రాజగోపాల్. మండల పరిధిలోని రామ్‌సాగర్ గ్రామానికి చెందిన గ్రామ తెలంగాణ ఉద్యమకారుడు బీఆరెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాగి చంద్రం కుమారుడు రాగి రాజు మృతి చెందిన విషయం తెలుసుకొని బుధవారం చంద్రం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. రాజు మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మైనార్టీ నాయకులు మహమ్మద్ యూసుఫ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను కూడా పరామర్శించారు. వెంకట్ గౌడ్, గ్రామ నాయకులు రామకష్ణ,లక్ష్మీనారాయణ గౌడ్, కనకస్వామి తదితరులు ఉన్నారు.

సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జోగిపేట
ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. గురువారం హైదరాబాదులోని ప్రగతిభవన్లో సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

రూ.లక్షా యాభై వేల ఎల్వోసీ అందజేత



నవతెలంగాణ-రాయికోడ్
మండల పరిధిలోని కర్చల్ గ్రామానికి చెందిన కల్పగురి రాజాగౌడ్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా అతనికి చికిత్స నిమిత్తం రూ.లక్షా యాభై వేల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉండి అన్ని విధాలు ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్చల్ గ్రామాధ్యక్షులు చంద్రశేఖర్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నారాయణఖేడ్
ఉమ్మడి మెదక్ జిల్లా తెలంగాణ పద్మశాలీ ఉద్యోగ సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయులు, యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి, రాష్ట్ర రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ మారుతి, నాగల్గిద్ద మండల వైస్ ఎంపీపీ పండరి యాదవ్, మావినెల్లి సర్పంచ్ విట్టల్‌రావు పాటిల్, సీపీఎం చిరంజీవి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జంగన్న గౌడ్



నవతెలంగాణ-సంగారెడ్డి
కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గడ్డమీది జంగన్న గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ గౌడ్, సంగారెడ్డి మండలాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి హరీష్‌గౌడ్, జిల్లా నాయకులు నర్సింలుగౌడ్, కుమార్‌గౌడ్‌లు జంగన్నను కలిసి శాలువా, పూలమాల బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

సైబర్ నేరాలతో తస్మాత్ జాగ్రత్త



నవతెలంగాణ-న్యాల్‌కల్
విద్యార్థులు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ అన్నారు. హద్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై, బాల్య వివాహాలపై, రోడ్డు ప్రమాదాలు, బ్యాంకు లావాదేవీలు, ఫోన్లలో అపరిచిత వ్యక్తులపై తగిన జాగ్రత్త ఉండాలని విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. హెడ్ కానిస్టేబుల్ సంజీవ్, సంగమేష్, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఉచితంగా ఆర్థోపెడిక్ సేవలు



నవతెలంగాణ-చేర్యాల
చేర్యాల మండల కేంద్రంలోని మనో చేతన పాఠశాలలో గల వికలాంగులు, మతిస్థిమితం లేని పిల్లలకు ఉచితంగా ఆర్థోపెడిక్ సేవలు అందిస్తామని సముద్రాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలోని మనో చేతన పాఠశాలకు బుధవారం చారిటబుల్ ట్రస్ట్ నుంచి వాటర్ ప్యూరిఫైడ్ కోసం రూ.20 వేలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మతిస్థిమితం లేని సమాజ సేవ చేయడంలో ఆత్మ సంతృప్తి దాగుందన్నారు. తన తండ్రి సముద్రాల భూమయ్య జ్ఞాపకార్థం సముద్రాల చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ ట్రస్టు ద్వారా సమాజానికి సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకొని చిన్నచిన్న ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దుర్గ, సాయి శ్రీహస్, మన చేతన పాఠశాల ఫౌండర్ చుక్క వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కాశెట్టి రమాదేవి, కాశెట్టి బాగయ్య,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





రాత్రి అయితే బతుకు బస్టాండే

- సంవత్సరాలు గడుస్తున్న మారని దుస్థితి
- మూడు కిలోమీటర్ల దూరంలో నూతన బస్టాండ్ నిర్మాణం
- టెర్మల్ బస్టాండ్‌గా మార్చేందుకు నిధుల కొరత

నవతెలంగాణ-గజ్వేల్
ఇంటికి వెళ్దామంటే బస్సు వెళ్లిపోయింది. అప్పటికే రాత్రి అయింది. తల దాచుకోవాలంటే బస్టాండ్‌లో నిద్రపోతే బతుకు తెల్లారే దుస్థితి. గజ్వేల్ బస్టాండ్‌ను నమ్ముకుని రాత్రి వరకు ఇక్కడే ఉంటే బతుకు బస్టాండ్‌గా మారే ప్రమాదం నెలకొంటోంది. రేకుల షెడ్డు కావడంతో కాలాలకతీతంగా ప్రయాణికులకు కష్టాలు పడుతున్నా పట్టించుకునే నాథుడేకరువయ్యాడు. సీఎం కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన నాటికి రూ.25 లక్షలతో 12 ప్లాట్ఫార్ములతో బస్టాండ్ ప్రారంభించక ముందే సమీకృత మార్కెట్ నిర్మిస్తామని కూల్చివేశారు. పక్కన రోడ్లు భవనాల శాఖ అతిథి గహం కూల్చివేసి అదే స్థలంలో ప్రస్తుతం రేకుల షెడ్డుతో బస్‌షెల్టర్ ఏర్పాటు చేశారు. ఈ బస్‌షెల్టర్‌తో వర్షాకాలం, శీతాకాలం, వేసవికాలంలో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గజ్వేల్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్దామని రాత్రివేళ వస్తే.. కంటి కునుకు తీయాలంటే ఎప్పుడు ఏం జరుగుతుందో భద్రత లేని కారణంగా సమీపంలోని వ్యాపార సంస్థల వరండాల్లో తలదాచుకుంటున్నారు. వర్షం పడితే పూర్తిగా బస్టాండ్ చుట్టూ నీటిమట్టం పెరుగుతుంది. వేసవిలో రేకుల షెడ్డు భగభగమంటుంది. చలికాలంలో తట్టుకోలేకపోతున్నారు. ఈ దుస్థితిని గత ఐదు సంవత్సరాలు నుంచి ప్రయాణికులు, ప్రజలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా పట్టించుకునే వారే కరువయ్యారు. ఈ బస్సుసెంటర్‌ను టెర్మల్ బస్టాండ్‌గా మారుస్తామని, ఇందుకు తగిన నిధులు కేటాయిస్తామని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గజ్వేల్ బస్టాండ్ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చినప్పుడు ప్రకటించిపోయారు. సంబంధిత కాంట్రాక్టర్‌ను సంప్రదించగా కేవలం నిర్మాణం జరుగుతున్న బస్టాండ్కు రూ.ఐదు కోట్లు మంజూరు చేశారని చెప్పారు. గజ్వేల్ నడిబొడ్డున ఉన్న బస్సు సెంటర్‌కు ఎలాంటి మరమ్మతు నిధులు మంజూరు కాదని స్థానిక నాయకులు సైతం ధ్రువీకరించారు. ప్రస్తుతం గజ్వేల్ పట్టణానికి మూడు కిలోమీటర్ దూరంలో రు.ఐదు కోట్లతో బస్టాండ్ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ప్రయాణికులకు ఈ బస్టాండ్ అందుబాటులో ఉండదని పెదవి విరుస్తున్నారు. పట్టణ నడిబొడ్డున బస్టాండ్‌కే దిక్కూ దివానలేదని, పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బస్టాండ్‌లో రాత్రి అయితే ప్రయాణికులకు ఎలా భద్రత ఉంటుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గజ్వేల్ పట్టణంలో స్థల సేకరణ చేయాలని అనేక సంవత్సరాలుగా ప్రజా సంఘాలు, ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండాపోతోంది. చివరకు పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకుని ప్రస్తుతం స్లాబ్ పూర్తి చేసి పనులు కొనసాగిస్తున్నారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న బస్సు సెంటర్‌ను టెర్మినెల్ బస్టాండ్గా మారిస్తే కొంత ఉపయోగముంటుందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. గజ్వేల్ పట్టణంతో పాటు ప్రజ్ఞాపూర్‌లో దశాబ్ద కాలంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఎక్స్ రోడ్లో బస్టాండ్ నిర్మిస్తామని స్థల సేకరణ చేశారు. ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు హడావుడి చేశారు. అసలు నిధులే మంజూరు లేని బస్టాండ్లకు ప్రజాప్రతినిధులు హడావుడి చేయడం హాస్యాస్పదంగా ఉందని స్థానికులు అంటున్నారు. ప్రజ్ఞాపూర్ వాసులు గజ్వేల్ ఎక్స్ రోడ్డు బస్టాండ్ కావాలని చాలా రోజులుగా స్థానిక ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి చేస్తున్నారు. ఇప్పటివరకు మట్టి కూడా తీయలేకపోయారు. పట్టణాల నడి ఒడ్డులో బస్టాండ్ లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు స్థానికంగా బంధువులు లేకపోవడం.. ప్రైవేట్ లాడ్జిలకు వెళ్లాలంటే డబ్బులు లేకపోవడం.. ఉన్నచోటనే తల దాచుకోవాలంటే అర చేతిలో ప్రాణాలు పెట్టుకుని తెల్లారే వరకు కుర్చీలో కూర్చుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి స్పందించి గజ్వేల్, ప్రజ్ఞాపూర్ పట్టణాలలో నిర్మాణం చేస్తామని చెప్పిన పనులకు నిధులు మంజూరు చేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఆపదలో ఆపన్న హస్తం

- సామాజిక సేవతో ముందుకు
- మహనీయుల బాటలో ఎస్సై సత్యనారాయణ





నవతెలంగాణ-రాయపోల్
ఆయన చేసేది పోలీసు ఉద్యోగం. ఉదయం లేచింది మొదలు పడుకునే వరకు తీరికలేని జీవితం. ఉద్యోగ ఒత్తిళ్లు, కుటుంబ బాధ్యతలు అన్ని నిర్వర్తిస్తూనే సామాజిక సేవలో తనదైన రీతిలో ముందుకు సాగుతున్నారు పోలీస్ అధికారి. ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు తోడునీడగా నిలుస్తున్నారు. దుబ్బాక మండలం పెద్దచీకోడ్ గ్రామానికి చెందిన తౌడ సత్యనారాయణ ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన సత్యనారాయణ కష్టనష్టాలను ఎదుర్కొని 1990లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సంపాదించారు. విధి నిర్వహణలో చూపిన నిబద్ధత ఆయనను ఎస్సైగా నిలబెట్టడానికి ఎంతగానో దోహదపడింది. తన ప్రాంతంపై పెంచుకున్న ప్రేమానురాగాలతో దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా విస్తత సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా అనేక సంస్థలు అవార్డులను అందజేశాయి. ఇటీవల ఢిల్లీలో దళిత సాహిత్య అకాడమీవారి జాతీయ స్థాయి అంబేద్కర్ పెల్లోషిప్ అవార్డును అందుకున్నారు. తెలంగాణ ఆర్సెంట్ కల్చర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి ఎన్. వేణుగోపాల్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఇటీవల దిశ ఫౌండేషన్ రాష్ట్రస్థాయి అవార్డును సైతం టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ గంట చక్రపాణి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా సత్యనారాయణ అందుకున్నారు. దుబ్బాక నియోజకవర్గం అన్ని మండలాలలో సత్యనారాయణ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. దుబ్బాక మండలం రాజక్క పేట గ్రామంలో దుబాయ్‌కి వలస వెళ్లి మృతి చెందిన గుంటి రాజు కుటుంబానికి రూ.3 లక్షల వ్యయంతో సత్యనారాయణ నిర్మించి ఇచ్చిన బీమ్ హెూం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం పొందింది. మిరుదొడ్డి మండలం జంగాపల్లి గ్రామానికి చెందిన అఖిల్ క్యాన్సర్‌తో బాధపడుతుండగా ఆయన కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. దుబ్బాక మండలం పోతారం గ్రామ పాఠశాల అభివృద్ధికి రూ.36 వేల ఆర్థిక సాయం అందజేశారు. దుబ్బాక మండలం పోతిరెడ్డి పేటలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రం సిద్దిపేటలో ఇందూరు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న చిత్రకారుడు శేఖర్‌కు రూ.15 వేల విలువైన సామగ్రి అందజేశారు. అనేక గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహాల స్థాపనకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. దౌల్తాబాద్, రాయపోల్ మండలాలలో గత సంవత్సరం శీతాకాలం సందర్భంగా వెయ్యి దుప్పట్లను నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేశారు. దౌల్తాబాద్, రాయపోల్ మండలాలలో నిరుపేద విద్యార్థులకు రూ.25 వేల విలువైన పుస్తకాలు, పరీక్ష సామగ్రి అందజేశారు. దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి అనూష ఆర్థిక ఇబ్బందుల్లో చదువు నిలిచిపోగా ఆమెకు ఆర్థిక సాయం అందజేసి మళ్లీ చదువుకోడానికి చేయూతనందించారు. అదే గ్రామానికి చెందిన యేసుమణి తల్లిదండ్రులను కోల్పోయి ముగ్గురి చెల్లెల్ల అలనాపాలన చూస్తుండడంతో ఆమెకు రూ.25 వేల విలువైన కుట్టు మిషన్ అందజేసి వారికి జీవనోపాధి కల్పించారు. కోనాపూర్ గ్రామానికి చెందిన చంద్రయ్యకు కష్ట కాలంలో ఆర్థిక సాయం చేశారు. నిత్యావసర వస్తువులు అందజేసి తన దాతత్వాన్ని చాటుకున్నారు. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు విద్యార్థులకు రూ.10 వేల ఆర్థిక సాయం చేసి వారి విద్య కోసం సహాయం అందించారు. మహమ్మద్ షాపూర్ గ్రామానికి చెందిన కిషన్ కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేసి ఆపదలో ఆదుకున్నారు. ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

మహనీయుల బాటలో..



నేను నిరుపేద కుటుంబంలో జన్మించి అనేక కష్టనష్టాలను ఎదురొడ్డి ఈ స్థాయికి చేరుకున్నా. ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అండగా నిలవడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నా. మహనీయులు బోధించిన పే బ్యాక్ టు ద సొసైటీ సూత్రం ఆధారంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.
- తౌడ సత్యనారాయణ, సామాజిక సంఘ సేవకులు

ఆల్ ఇండియా సమతా సైనిక్‌దల్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి
ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ క్యాలెండర్‌ను బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సమతా సైనిక్‌దల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయమొల్లా నర్సింగ్‌రాజ్ మాట్లాడుతూ.. 13 మార్చ్ 1927న నాగపూర్ కేంద్రంగా ఆల్ ఇండియ సమతా సైనిక్ దల్ అనే సంస్థను బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రారంభించారన్నారు. అంటరాని కులాల్లో నున్యత భావాన్ని తొలగించి ఆత్మ విశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని పదిలం చేశాడన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సమతా సైనిక్‌దళ్ కృషి చేస్తుందన్నారు.సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మ్యాదరి బాల్‌రాజ్, ఎస్సీ, ఎస్టీ విజలెన్స్ మానిటర్ కమిటి సభ్యులు దుర్గాప్రసాద్, సదాశివపేట మండల కన్వీనర్ సాయిబాబా, మండల నాయకులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



నవతెలంగాణ-హత్నూర
ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ, హెూప్ న్యూరో మల్టీస్పెషల్టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలి స్టులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రతీఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వడంతో పాటు ఆరోగ్య సమస్యలు వస్తే పూర్తి స్థాయిలో ఉచిత వైద్యం అందేలా కృషి చేస్తానన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని ఈ సందర్భంగా సూచించారు. హెూప్ న్యూరో మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రతినిధులు శంకర్, కృష్ణమూర్తిలు మాట్లా డుతూ.. సేవ చేయాలని దృక్పథంతో జర్నలిస్టుల వైద్య ఖర్చులు 50శాతం డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జర్నలిస్టు సభ్యులు చేసుకోవాలని సందర్భంగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ కెవి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్‌రావు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు హెల్త్ ప్రాబ్లమ్స్ ఉంటే ఈ హాస్పిటల్‌లో 50శాతం డిస్కౌంట్‌తో వైద్యం అందించడంపై ఆబ్జెక్షన్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 100 సార్లు రక్తదానం చేసిన ఇంద్ర శేఖర్ రెడ్డిని సన్మానించారు. నాయకులు నరసింహారెడ్డి, ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షులు రాజేందర్, రామచంద్రరెడ్డి, రవే ఎష్, సుధాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట కండక్టర్‌కు ప్రశంసా పత్రం



నవతెలంగాణ-జోగిపేట
తెలంగాణ ఆర్టీసీ ఎం.డి సజ్జనార్ చేతుల మీదుగా జోగిపేట పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ ఉసా శివశంకర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. బుధవారం హైదరాబాదులోని ఆర్టీసీ కల భవన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈ పత్రాన్ని అందించారు. సంగారెడ్డి డిపోలో శివశంకర్ ఆర్టీసీ కండక్టర్‌గా పని చేస్తున్నాడు. అయితే ఇటీవల ఓ మహిళకు సంబంధించిన ఆభరణాల బ్యాగును బస్సులో పోగొట్టుకోవడంతో.. వాటిని శివశంకర్ భద్రంగా ఆమెకు తిరిగి అప్పగించాడు. ఆర్టీసీ అధికారులు అతను చేసిన సేవా కార్యక్రమాన్ని గుర్తించి ప్రశంసపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఎండి చేతుల మీదుగా అవార్డు పొందడం ఎంతో ఆనందంగా ఉందని, అవార్డు రావడానికి కృషిచేసిన సంగా రెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు.. ఆర్టీసీలో ప్రయాణం ఎంతో సురక్షితమని, ప్రజలం దరూ ప్రయాణించి ఆర్టీసీ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కోసం చెన్నైకి మహిళా రైతులు



నవతెలంగాణ-జిన్నారం
నోవాటీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చెన్నైలో సేంద్రియ వ్యవసాయం, మౌలిక సదుపాయాల అవగాహన సదస్సు కోసం మండలంలోని సోలక్‌పల్లి గ్రామ మహిళా రైతులు వెళ్తున్న సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్ జెండా ఊపి బస్సును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సాధికారతిక కోసం నోవాటిస్ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 50 మంది మహిళా రైతులు నూతన వ్యవసాయ పద్ధతుల అవగాహన, సేంద్రియ ఆర్గానిక్ వ్యవసాయం అంశాలపై శిక్షణ కోసం చెన్నైకు వెళ్లడం అభినందనీయమన్నారు. గతంలో ఈ ప్రాంతం నుంచి నోవాటిస్ సంస్థ 100 మంది రైతులకు వారం రోజులపాటు అవగాహన కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, అండూర్ సర్పంచ్ ఖదీర్, రాళ్లకత్వ సర్పంచ్ రమా మల్లేష్,సోలక్ పల్లి ఎంపీటీసీ స్వాతి ప్రభాకర్ రెడ్డి స్వచ్ఛంద సంస్థ అధికారులు నాయకులు అండుర్ సోలక్ పల్లి, రైతులు పాల్గొన్నారు.

రోడ్లతోనే గ్రామాలభివృద్ధి



నవతెలంగాణ-నారాయణఖేడ్
రోడ్లతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మున్సిపల్ పరిధి నుంచి రాయిపల్లి పిడబ్ల్యూడీ రోడ్డు నుంచి ముగ్దుంపూర్ వయా పంచగామ, రాణాపూర్, తున్నూర్ వరకు రూ.4 కోట్ల 25 లక్షల 75 వేలతో నిర్మిస్తున్న బిటీ రెన్యువల్‌కు ఎమ్మెల్యే బుధవారం భూమి పూజచేశారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా 6 గ్రామాల ప్రజలకు ఇన్ని రోజుల కష్టాలు తీరనున్నాయన్నారు. గత పాలకుల నిర్వాకాన్ని ప్రజలు చూశారని, తమ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అంతటా రోడ్డు సౌకర్యం కల్పించామన్నారు. మండల మున్సిపల్ ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్
విద్యార్జనే ధ్యేయంగా విద్యార్థులు నిరంతరం శ్రమిస్తూ ఉన్నత లక్ష్యాల సాధనలో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని ఖేడ్ ఎంపీపీ క్ర్ర చాంది బాయి చౌహాన్ తనయుడు, బంజారా సేవాలాల్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు క్ర్ర రమేష్ చౌహాన్ అన్నారు. బుధవారం మండలం పరిధిలోని ర్యాకల్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ శరత్ సూచనలతో అల్పాహారం పంపిణీని ఈ విద్యాసంవత్సరం మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు చేస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరింతగా ప్రత్యేక తరగతులలో చురుకుగా పాల్గొని 100శాతం ఉత్తీర్ణులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్ ఎంసీ చైర్మన్ జ్ఞానేశ్వర్, మాజీ సర్పంచ్ అంజయ్య, స్ ఎంసీ మాజీ చైర్మన్ సాయాగౌడ్, వార్డ్ మెంబెర్ పండరి, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు హనుమాన్లు, నర్సింలు, దత్తు, పాండు, భూమయ్య, గ్రామస్తులు చంద్రారెడ్డి, రవీందర్, చోటురామ్, సాయిలు పాల్గొన్నారు.

బోధనాభ్యసన సామగ్రి మేళా..



నవతెలంగాణ-జోగిపేట
స్థానిక వాసవి కల్యాణ మంటపం జోగిపేటలో ఫౌండేషనల్ లిటరసీ మరియు న్యూమరసీ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బుధవారం బోధనాభ్యసన సామగ్రి(టీఎల్‌ఎం) మేళాను పాఠశాల విద్యాశాఖ, అందోలు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి బండికృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. బోధనాభ్యసన సామగ్రి మేళాలో మండలంలోని 36 పాఠశాలల ఉపాధ్యాయులు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానంలో పలు రకాల బోధనాభ్యసన సామగ్రిని రూపొందించారన్నారు. ఇందులో మొదటి స్థానంలో నిలచిన పాఠశాల జిల్లా స్థాయి బోధనాభ్యసన మేళాకు వెళ్తుందన్నారు. పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, పత్రిక సంపాదక కార్యవర్గ సభ్యులు మాణయ్య మాట్లాడుతూ.. మంచి బోధనాభ్యసన సామగ్రి.. విద్యార్థులు విషయాన్ని అలవోకగా నేర్చుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీపీ జోగు బాలయ్య, జెడ్పీటీసీ రమేష్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, ఎంపీడీవో సత్యనారాయణ, నోడల్ ఆఫీసర్ సంగప్ప, జోగిపేట స్కూల్ కాంప్లెక్స్ ఎఫ్ఎల్ఎస్ నోడల్ ఆఫీసర్ టి.నర్సింలు, నెరేడిగుంట స్కూల్ కాంప్లెక్స్ ఎఫ్ఎల్ఎస్ నోడల్ ఆఫసర్ ఎస్ రవీందర్ రెడ్డి ,డాకూర్ స్కూల్ కాంప్లెక్స్ ఎఫ్ఎల్ఎస్ నోడల్ ఆఫీసర్ జి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

టీచర్ విజయ్ సాగర్ ఏడో వర్ధంతి



నవతెలంగాణ-నారాయణఖేడ్
నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన సంఘిక శాస్త్ర టీచర్ విజయ్‌సాగర్ ఏడో వర్ధంతిని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాగా విజయ్ సాగర్ సోదరుడు వెంకట్ సాగర్ బాలికల పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు, పంపిణీ చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. విజయ్ సాగర్ లాంటి ఉపాధ్యాయుని కోల్పోవడం ఖేడ్ ప్రాంతానికి చాలా లోటన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. విజయ్ సాగర్ సాంఘిక శాస్త్రాన్ని అవలీలగా బోధించి విద్యార్థుల మనసును చురగొన్నా డన్నారు. కల్హేర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్, గూడూరు సర్పంచ్ ప్రభాకర్ ండ్డి, లయన్స్ క్లబ్ నిర్వాహకులు వెంకట్రావు, జైపాల్ రెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి పాండురంగారెడ్డి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అనురాధ, ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాథోడ్, ఉపాధ్యాయులు దేవిసింగ్ రాజు రామారావు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 సంవత్సర నూతన క్యాలెండర్‌ను బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా పీఆర్‌టీయూ నాయకులు ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సామ్య, మండల శాఖ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లాలు నాయక్, కౌన్సిలర్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బోధనకై టీఎల్ఎం మేళా ఉపయోగపడుతుంది

- ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్‌యాదవ్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించేందుకు టీఎల్ఎం (టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) పద్ధతి చాలా ఉపయోగకరంగా ఉంటుందని తూప్రాన్ ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు. తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎఫ్ఎల్ఎం టీఎల్ఎం మేళాను ఏర్పాటు చేయగా ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కరోనా కారణంగా పాఠశాలలు మూతపడి విద్యార్థులు చదువులో చాలా వరకు వెనకబడినట్టు తెలిపారు. అలాంటి విద్యార్థులకు మంచి చదువును అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన టీఎల్ఎం పద్ధతి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం టీఎల్ఎంలో మంచిగా తయారు చేసిన వారిని గుర్తించి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎంపీడీవో అరుంధతి, ఎంఈవో యాదగిరి, హెచ్ లక్ష్మణ్, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, ఎఫ్ఎల్ఎం నోడల్ అధికారి మల్లేశంలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం లభిస్తుందని సర్పంచ్ ఆంజనేయులు అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాల గొంది గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ హరీశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భవతులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడి కేంద్రానికి వచ్చి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భవతులకు బాలింతలకు గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, అంగన్వాడి టీచర్ రేణుక, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీల ఏర్పాటు



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని జబ్బపూర్ గ్రామంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలకు బీజేపీ రాష్ట్ర నాయకులు పూదరి నరసింహ గౌడ్, నందన్ గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ బలపడుతుందన్నారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీని గద్దె దించుతామన్నారు. గ్రామ స్థాయిలో బూత్ కమిటీ సభ్యులు పార్టీ విస్తరణకు తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జబ్బపూర్ గ్రామ బీజేపీ కార్యకర్తలు, సెంటర్ గ్రామ బూత్ అధ్యక్షుడు రంగు ప్రదీప్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రవల్లి మధు యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

రంగంపేట ఆశ్రమంలో అక్షర లక్షల గాయత్రీ యజ్ఞం

- హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి, సునీత రెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేటలోని శ్రీ గురు మదనానంద స్వామి ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పర్యవేక్షణలో నర్సాపూర్ డివిజన్ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం "అక్షర లక్షల శ్రీ గాయత్రీ మహా మంత్ర పునఃచరణ యజ్ఞం" ముగింపులో భాగంగా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డిలు హాజరై పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచాన్ని నడుపుతుంది దైవ శక్తి అని, మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. అలాగే స్వామి అనుగ్రహంతో సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నర్సాపూర్ నియోజకవర్గానికి కాళేశ్వరం జలాలు తీసుకొచ్చి సస్యశ్యామలంగా వర్ధిల్లుతుందన్నారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామిని దర్శించుకున్నారు. నర్సాపూర్ డివిజన్ బ్రాహ్మణ సంఘం చేపట్టిన అక్షర లక్షల గాయత్రీ మహా యజ్ఞం ఎంతో పవిత్రమైందన్నారు. ఇందులో భాగంగా మధుశ్రీ శర్మ మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితి నుంచి ప్రతి ఒక్కరిని కాపాడాలన్న దీక్షతో నర్సాపూర్ డివిజన్‌కు చెందిన 59 మంది బ్రాహ్మణులు శంకర జయంతిని మొదలుకొని శ్రావణ పౌర్ణమి వరకు 100 రోజులపాటు గాయత్రీ మహా మంత్రాన్ని జపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు హరిప్రసాద్ శర్మ, హరిక్రిష్ణ శర్మ, మాణిక్య శర్మ, కొల్చారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మంజుల కాశీనాథ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరిశంకర్ గుప్తా, ఎనగండ్ల సర్పంచ్ వీరారెడ్డి, సైతర ఎంపీటీసీ ఎల్లయ్య, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ముత్యంగారి సంతోష్, యూత్ నాయకులు యాబన్నగారి రవితేజ రెడ్డి, బండి రమేష్, శివాంజనేయులు, ప్రభులింగం, ఆత్మకమిటీ డైరెక్టర్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

- నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు పొందిన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం పర్కిబండ గ్రామానికి చెందిన ఠాకూర్ సాయితేజ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా అతనికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ కింద రూ.42 వేలు మంజూరు కాగా, బుధవారం నర్సాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సీఎంఆర్ఎఫ్ పొందాలంటే అనేక కార్యాలయాలు తిరగాల్సి వచ్చేదని కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందరికి అందుబాటులో ఉంటూ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తూ ఆదుకుంటున్నట్టు తెలిపారు. ప్రవేటు ఆసుపత్రులలో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుని లబ్ధిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచ శ్రీరాం, ప్రభాకర్, అశోక్, ఎల్లం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సులభమైన పద్ధతిలో విద్యార్థులకు బోధన చేయాలి

ఎంపీపీ గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, జెడ్పీటీసీ లక్ష్మీ లింగం



నవతెలంగాణ-మిరుదొడ్డి

సులభమైన పద్ధతిలో విద్యార్థులకు బోధన చేయాలని ఎంపీపీ గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, జెడ్పీటీసీ లక్ష్మీ లింగంలు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో బోధనాభ్యాస సామాగ్రి మేళ నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సులభ పద్ధతిలో విద్యార్థులకు బోధించే విధానాన్ని మేళాలో ప్రదర్శించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సులభ పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యా బోధన చేయాలని ఎంపీపీ భాస్కరాచారి సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన బోధనాభ్యాస సామాగ్రి మేళను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మేళాలో విద్యార్థులకు బోధించే విధానాన్ని ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయిలు, జెడ్పీటీసీ లక్ష్మీ లింగం, ఎంఈఓ ప్రభుదాస్, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లేశం, భాగ్యలక్ష్మి, పలువురు పాల్గొన్నారు.



బూత్ కమిటీల ఏర్పాటుతో బీజేపీ మరింత బలోపేతం

- నియోజకవర్గ పాలక్ కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-నర్సాపూర్



బూత్ కమిటీల ఏర్పాటుతో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని నర్సాపూర్ నియోజకవర్గ పాలక్ కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం నర్సాపూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో శక్తి కేంద్రాల ఇన్‌చార్జిల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ పాలక్ కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం కావడానికి పార్టీ నాయకులను కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తుందన్నారు. ఈ నెల 7న బూత్ కమిటీ సభ్యులతో రాష్ట్రవ్యాప్తంగా ఆయా నియోజకవర్గాలలో సమావేశాలు నిర్వహిస్తున్నందున ఆ దిశగా రాష్ట్ర నాయకులు జిల్లా, మండలాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసే కార్యకర్తలను సమన్వయం చేయనున్నట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నిర్వహించనున్న రాష్ట్ర బూత్ కమిటీ సమావేశంలో జేపీ నడ్డా ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా 7వ తేదీన బూత్ కమిటీ మీటింగ్‌లు ఉంటాయని తెలిపారు. నర్సాపూర్‌లో 302 బూత్‌లు, 88 శక్తి కేంద్రాలు ఉన్నాయని, ఎక్కడైతే బూత్ కమిటీలు లేవో అక్కడ బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని అందుకు శక్తి కేంద్రాలు సహకరించాలన్నారు. 4,5,6 తేదీలలో బూత్ కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు సర్పంచులకు కేంద్రం ఇస్తున్న నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం దొడ్డిదారిన కాజేస్తుందని మండిపడ్డారు. సర్పంచులు ఇబ్బంది పడవద్దని కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందన్నారు. సర్పంచులకు జరుగుతున్న అన్యాయానికి బీజేపీ అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని, ప్రజా సమస్యలపైన బీజేపీ నాయకులు కార్యకర్తలు ఎప్పటికప్పుడు పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పాప గారి చిన్న రమేష్ గౌడ్, కౌన్సిలర్లు గోడ రాజేందర్, బుచ్చేష్ యాదవ్, అధ్యక్షులు నర్సింగ్ రావు నాయక్, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపులు పేదలకు వరం

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి
లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-గజ్వేల్

హెల్త్ క్యాంపులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. బుధవారం లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో తిరుమల టాకీస్ వద్ద మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. ఇలాంటి హెల్త్ క్యాంపులు గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిరుపేదలు ఆర్థికంగా వెనకబడిపోవడంతో వారికి విలువైన ఆరోగ్య సేవలు అందడం లేదన్నారు. అలాంటి ప్రాంతాలను ఎంచుకొని లైన్స్ క్లబ్ మెగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతిరోజు ఉదయం అల్పాహారం లైన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్నారని, నోట్ బుక్స్ అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, స్థానిక కౌన్సిలర్ రజిత గౌడ్, శ్రీనివాస్, రహీం, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, శిరీష రాజు, శ్యామల మల్లేశం, లక్ష్మీ కిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు మతీన్, బీ ఆర్ ఎస్ నాయకులు వినయ్ రెడ్డి, నవాజ్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

జిల్లా సదర్ ఖాజీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-సిద్దిపేట



ముస్లిం సమాజానికి చెందిన వివాహాలను జరిపించి, వారికి అధికారికంగా సర్టిఫికెట్లు ఇవ్వడానికి పట్టణంలోని బార ఇమాం చౌరస్తాలో ఏర్పాటు చేసిన సదర్ ఖాజీ కార్యాలయాన్ని మాజీ ఉర్దూ బోర్డ్ డైరెక్టర్ కలీముర్ రెహ్మాన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఏర్పడిన తర్వాత మొదటి సారిగా జిల్లా సదర్ ఖాజీగా జాహీరుద్దీన్‌ను ప్రభుత్వం నియమించించి, కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముర్షద్ గడ్డ దర్గా పీఠాధిపతి హకీమ్ చిష్టి, సిద్దిపేట తాంజముల్ మసాజిద్ అధ్యక్షులు అజాం అలీ జావేద్, ముఫ్తి అబ్దుల్ సలామ్ ఖాస్మి, ముఫ్తి మసూద్ ఆలం ఖాస్మి, ఇక్బాల్ అశ్రఫీ, బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఫక్రుద్దీన్, మత పెద్ద అబ్దుల్ సమీ, అడ్వకేట్ రియాజ్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

కడవేరుగు గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో జిల్లా విద్యుత్తు అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు రోడ్డు పక్కన అనువైన స్థలం ఉన్నట్లు పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో భాస్కర్ రెడ్డితోపాటు రైతు సంఘం మండల కమిటీ సభ్యుడు పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

నిరుపేదలకు వైద్యం ఖర్చులు



నవతెలంగాణ- గజ్వేల్

పేదలకు వైద్యం ఖర్చులను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మున్సిపల్‌కు చెందిన నహీదా గత నెల రోజుల క్రితం జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ఆమెకు బ్లడ్ క్యాన్సర్ అని తేలిందని ఆయన తెలిపారు. నిరుపేద కుటుంబానికి నహీదాకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం తగిన వైద్య ఖర్చులు అందించిందని ఆయన చెప్పారు. సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.2.50 లక్షలను మంజూరు చేస్తూ చెక్కులు అందించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలను ఆదుకుంటుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విరాసత్, నవాజ్ మీరా, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నరేష్ గుప్తా, నర్సింలు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి, నాయకులు హైమద్, గడియారం స్వామి చారి తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి షిరిడి సాయిబాబా దేవాలయ 26వ వార్షికోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవాలయ 26 వార్షికోత్సవాలు ఈ నెల 24 నుంచి మూడు రోజులపాటు జరగనున్నాయని దేవాలయ కమిటీ చైర్మన్ కొండ కృష్ణమూర్తి, అధ్యక్షులు గందే శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ 24న వార్షికోత్సవ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 25న ప్రత్యేక పూజలతో పాటు సాయి యజ్ఞం నిర్వహించడం జరుగుతుందన్నారు. 26న వసంత పంచమి సందర్భంగా సాయంత్రం రథోత్సవం ఉంటుందన్నారు. చివరి రోజున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి, వారికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన నైపుణ్యాలను పెంచుకునేందుకు తొలిమెట్టు



నవతెలంగాణ-నంగునూరు

విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలను పెంపొందించడానికి తొలిమెట్టు కార్యక్రమం దోహదం చేస్తుందని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. బుధవారం నంగునూరులోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని ప్రాథమికోన్నత ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తయారుచేసిన బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శనను మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు సందర్శించారు. తొలిమెట్టు కార్యక్రమ మండల నోడల్ అధికారి ప్రభాకరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మమతా జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతి, మండల కో ఆప్షన్ నెంబర్ ఎం.డి రహీమ్, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి నర్మెట ఉన్నత పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయుడు యాదగిరి తదితరులు పాల్గొని ఈ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాగుల సారయ్య మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు బోధనా అభ్యసన సామాగ్రి మేళాను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవాలన్నారు. ఈ ప్రదర్శనలో ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోధనాభ్యసన సామాగ్రి విద్యార్థుల్లో విద్యాభ్యాసనము పెంపొందించడమే కాక ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందనే విషయాన్ని రుజువు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హనీంద్ర ప్రసాద్, మనీష్ కుమార్, హరికృష్ణ, జయపాల్ యాదవ్, దేవులపల్లి నరసయ్యలు, మండలంలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి, బండారు ప్రసాద్ రెడ్డి, శనిగరం కనకయ్య, పొన్నమల్ల రాములు, సంగురామకృష్ణ, శ్రీనివాస్, వీరారెడ్డి, వెంకట్ నర్సారెడ్డి, శ్రీకాంత్, నీరజ, వినోద, మహేశ్వరి, విజయ రాణి, తహసీన్ సుల్తానా, సీఆర్పీలు పెంటయ్య, మోహన్ బాబు, అశోక్, తిరుపతి, ఆర్పీ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోతాం



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యతిరేకా విధానాలను ప్రజల్లోకి తీసుకుపోదామని గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి కుమ్మరి శంకర్ తెలిపారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆధ్వర్యంలో 119 నియోజకవర్గాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే గజ్వేల్ నియోజకవర్గంలోని ముఖ్యమైన బీజేపీ నాయకులను ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు. నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అదేరోజు గజ్వేల్‌లో బీజేపీ కార్యకర్తల సమావేశాన్ని స్థానిక ప్రజ్ఞ గార్డెన్‌లో నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఇతర విషయాలపై చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాంరెడ్డి, నంద గౌడ్, పేర్ల శ్రీనివాస్, గురువారెడ్డి, నాయకులు సురేష్. బండారు మహేష్, రాములు, మనోహర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సంగెం మధు, జేరిపోతుల జనార్దన్



నవతెలంగాణ-సిద్దిపేట

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సంగెం మధు, జేరిపోతుల జనార్ధన్‌లను ఎన్నుకున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరిగిన ఏఐఎస్ఎఫ్ జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీ 17 మంది కౌన్సిల్‌తో, 11 మంది జిల్లా కార్యవర్గ సభ్యులతో, 6గురు ఆఫీస్ బేరర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో ఈ అవకాశాన్ని ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు మంద పవన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో విద్యార్థుల పక్షాన విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని, జిల్లాలోని అన్ని మండలాల్లో సభ్యత్వంతో పాటు నిర్మాణ కమిటీలు వేసి జిల్లాలో బలమైన విద్యార్థి సంఘంగా నిర్మిస్తామన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామగల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిట్యాల శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఠాకూర్ సంపత్, జిల్లా కోశాధికారిగా ఇప్పల పూజిత, కార్యవర్గ సభ్యులుగా వర్షిని, కళ్యాణ్, రవీందర్, ప్రవీణ్, అవేజ్‌తోపాటు కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

డీసీసీబీ ఆర్థిక అక్షరాభ్యాసం సమావేశంలో పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని డీసీసీబీ బ్యాంక్ బ్రాంచ్‌లో బుధవారం 2023 సంవత్సరానికిగాను బ్యాంక్ మేనేజర్, సిబ్బంది ద్వారా డీసీసీబీ ఆర్థిక అక్షరాభ్యాసం సమావేశం నిర్వహించారు. డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ మెదక్ బ్యాంక్ వారి క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు డైరీ ఆవిష్కరణ చేశారు. అనంతరం వెంకటయ్య మాట్లాడుతూ డ్వాక్రా గ్రూప్‌లను వీలైనంత ఎక్కువగా డీసీసీబీ బ్యాంక్‌లో చేర్పించాలని సీసీ, సీఏ, వీవోలకు తెలిపారు. అక్బరుపేట భూంపల్లి నూతన మండలంగా ఏర్పడింది కాబట్టి డీసీసీబీ బ్యాంక్ సేవలు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని, ఫోన్ పే, ఆన్లైన్ సేవలు కూడా అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ సమావేశంలో అక్బరుపేట సర్పంచ్ స్వరూప బుచ్చయ్యతో పాటు బ్యాంక్ మేనేజర్ శ్వేతా సిబ్బంది పాల్గొన్నారు.

స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



జెడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధకృష్ణ శర్మ

నవతెలంగాణ-సిద్దిపేట

స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, యువత యొక్క శక్తి, సామర్థ్యాలను దేశాభివృద్ధికి పునరంకితం చేయాలని జెడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధకృష్ణ శర్మ అన్నారు. విపంచి కళా నిలయంలో జిల్లా యువజన సర్వీసుల, క్రీడల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా యువజనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జానపద నృత్యాల విభాగంలో మొదటి బహుమతి గుస్సాడి నృత్యం ప్రదర్శించిన బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు, రెండవ బహుమతి విక్కీ డ్యాన్స్ గ్రూప్, పాటలలో మొదటి బహుమతి ప్రసాద్ రాగమాధురి గ్రూప్, రెండవ బహుమతి ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు), మూడవ బహుమతి రమ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు)కు వరించగా, ఉపన్యాస పోటీలలో మొదటి బహుమతి శ్రీహిత రెడ్డి, రెండవ బహుమతి సోహా సంరిన్ లను ఎంపిక చేశారు. వీరిని రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ ఫైజన్ అహ్మద్, జిల్లా యువజన సంక్షేమ,క్రీడా శాఖ అధికారి నాగేందర్, సెట్విన్ కోఆర్డినేటర్ అమీనా భాను, స్పోర్ట్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, న్యాయ నిర్ణేతలు చంటి, నరసింహులు, సుభాష్, స్వామి, జిల్లా యువజన సంఘాల సమితి జిల్లా ఉపాధ్యక్షుడు అధికం రాజుగౌడ్, చేపూరి విజయ్ కుమార్ గౌడ్, అర్జున్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిల సమస్యలను పరిష్కారించకపోతే పోరామే

రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పన్న రాంరెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రంలోని రెడ్డిల సమస్యలు పరిష్కారించక పోతే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలకు దిగుతామని రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పన్న రాంరెడ్డి హెచ్చరించారు. బుదవారం ప్రెస్ క్లబ్ లో జరిగిన రెడ్డి జేఏసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రెడ్డిలకు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మధ్య కాలములో జరిగిన ఉప ఎన్నికల్లో కుడా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటును పరిశీలిస్తామని చెప్పి ఓట్లు దండుకొని తప్పించుకొని తిరుగుతున్నారని అన్నారు. రెడ్డిలలో అనేక మంది నిరుపేదలు కనీసం రెండు పూటలు కూడా తినలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఆర్థికంగా వెనుకబాటుతో పిల్లలను ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను రెడ్డిలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రెడ్డిలను ఏ మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా రానున్న రోజుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు మా రెడ్డి రాంలింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపా అధ్యక్షులు లక్ష్మరెడ్డి, జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు కెసిరెడ్డి శశికల రెడ్డి, నాయకులు వెంకట రెడ్డి, తిరుపతి రెడ్డి, విజయా రెడ్డి, అశోక్ రెడ్డి, రాజి రెడ్డి, పద్మ, మహేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ అంటే భయపడకూడదు



నవ తెలంగాణ-రాయపోల్

ఇంగ్లీష్ సబ్జెక్ట్ అనగానే విద్యార్థులు భయపడి చదవడానికి వెనకాడతారని గజ్వేల్ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆంగ్లంలో గ్రామర్, వివిధ అంశాలపై మెలుకువలు పాటించాలని తరిఫీదునిచ్చారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తుందన్నారు. దానిలో భాగంగానే మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారు అన్నారు. విద్యార్థులు ఆంగ్లం గణితం సబ్జెక్ట్ అంటే అంత భయపడతారని ఎలాంటి అపోహలు భయ పడకుండా చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి రాధ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన పవన్‌కుమార్

నవ తెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను వారి నివాసంలో తెలంగాణ జాగతి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొండూరు పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారత జాగృతి భవిష్యత్ కార్యాచరణపై చర్చించామని తెలిపారు.

రేకులకుంట ఆలయ ఆదాయం లెక్కింపు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రేకులకుంట మల్లికార్జున దేవస్థానంలో ఈవో విశ్వనాశర్మ , పర్యవేక్షణ అధికారి రవికుమార్ సమక్షంలో బుధవారం ఆలయ హుండీ ని లెక్కించారు.ఈ మేరకు లెక్కింపు జరగగా 15 లక్షల 86 వేల 471 రూపాయలు హుండి ఆదాయం వచ్చిందని ఆలయ వర్గం తెలిపింది. కార్యక్రమంలో ఆలయచైర్మన్ రొట్ట రమేష్ , పాలకమండలి ఆలయ సిబ్బంది ,ఒగ్గు పూజారులు ఉన్నారు

కంటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ -గజ్వేల్

కంటి సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ఈ నెల 18న ప్రారంభమయ్యే కంటి పరీక్షల కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక కౌన్సిల్, వార్డు అధికారులు అందుబాటులో ఉండి కంటి పరీక్షలు అవసరం ఉన్న వారందరూ చేయించుకునేలా సహకరించాలన్నారు.

గ్రామీణ ప్రాంతానికి విస్తరిస్తున్న వైద్య సేవలు

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో వైద్య సేవలు రోజురోజుకు విస్తరిస్తున్నట్లు తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ పిడిచేడ్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన సోమనాథ్ జనరల్ హాస్పిటల్‌ను మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో కలిసి ఆయన ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయన్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. సోమనాథ్ హాస్పిటల్ యజమాని రేఖరామ్ చంద్రంగౌడ్, డాక్టర్ కళ్యాణ్, సుజయ్, లవన్, అనిల్‌ను అభినందించారు. కార్యక్రమంలో గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణరెడ్డి, వైస్ చైర్మన్ జకీవుద్దీన్, కౌన్సిలర్ శహనాజ్ సమీర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖాజా విరసత్ అలీ, గుంటుకు రాజు, రహీం, అత్తెల్లి శ్రీనివాస్, బబ్బురి, రజిత, బాలమని శ్రీనివాస్ రెడ్డి, శ్యామల మల్లేశం, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిది చెక్కు అందజేత

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ గ్రామానికి చెందిన సంధ్య గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు అయ్యాయి కాగా రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60 వేల చెక్కును రాష్ట్ర ప్రభుత్వం తరపున బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. అందించిన వారిలో ఎంపిపి బాలేశం గౌడ్ బిఅరెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బాల్ బిఅరెస్ జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు, నాచారం డైరెక్టర్ బుద్ద నాగరాజు బిఅరెస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ వార్డు సభ్యులు చిన్న సత్యం, కొంపెల్లి మహేష్, కొండపోచమ్మ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య, నాయకులు హనుమంతరెడ్డి, నర్సింలు, జహంగీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వెంటనే 121 జీవోను అమలు చేయాలి

- ఆలయ ఈవోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఒగ్గు పూజారుల బృందం ఆవేదన



నవతెలంగాణ దుబ్బాక రూరల్

చాలీచాలని వేతనంతో కుటుంబ పోషణ భారంగా మారుతుందని ,అటెండర్ కు వచ్చే వేతనం కన్న తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని జీవో ఆర్ టీ ప్రకారం ఒగ్గు పూజారులకు గ్రాంటి నెట్ వర్తింపజేయాలని ఆందోళనకు దిగారు.ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని రేకులకుంట ఆలయంలో బుధవారం జరిగింది.దుబ్బాక మండల పరిధిలో ని రేకులకుంట మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ ఆలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశపారంపర్యంగా దేవాలయం లో పనిచేస్తున్న అర్చక ఒగ్గు పూజారులకు 121 జీవో అమలు చేయాలని ఒగ్గు అర్చక పూజారులు చెరుకూరి మల్లేశం డిమాండ్ చేశారు. ... శ్రీ రేకులకుంట మల్లికార్జున స్వామి దేవాలయంలో ఒగ్గు పూజారులు పూజలు చేయడం అనవాయితీ. పడమటి దిశ ముఖ మండపంలో మల్లీకార్జున స్వామి దేవాలయం వద్ద ఒక గ్రూపు ఒగ్గు పూజారులు, తూర్పు దిశ ముఖ మండపం రేణుకా ఎల్లమ్మ అమ్మవారి వద్ద ఒగ్గు పూజారులు, అర్చకులు పూజలు నిర్వహిస్తాం అన్నారు.మా ఒగ్గు పూజారుల సమస్యలను ఈవో కి చెప్పుకుందాం అంటే ఆయన ఈ రేకులకుంట ఆలయానికి కనీసం సంవత్సరంలో ఒక్క సరైన వచ్చిన రోజులు లేవన్నారు. వంశపారంపర్యంగా ఎన్నో సంవత్సరాలుగా ఈ దేవాలయంలో అర్చక ఒగ్గు పూజారులు పూజలు పనిచేస్తున్నామని అన్నారు. ఇందులో చెరుకూరి, కోటి, పయ్యావుల, పెరుగు, చిల్ల, దాసరి, మొగుళ్ళ, కుటుంబాలకు చెందిన 65 మంది పనిచేస్తున్నామన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ దేవాలయం లో వంశపారంపర్యంగా పనిచేస్తున్న కేవలం 3300 రూపాయల చాలిచాలని వేతనం కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 2010లో మాతోపాటు పనిచేసిన ఆరుగురికి మాత్రం నెలకు 60 వేల జీతం వస్తుందని, మాకు కూడా వారితో సమానంగా గ్రాంటినెంట్ ఇవ్వాలని ఆలయం ఈవో విశ్వనాథ శర్మ కు బుధవారం ఆలయంలో వినతిపత్రం అందజేశారు. దేవాలయంలో పనిచేస్తున్న స్లీపర్ కూడా ఒగ్గు అర్చకుల కంటే ఎక్కువ జీతం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేవాలయం వద్ద పగలు రాత్రి పనిచేసిన తమకు సరైన న్యాయం జరగడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటి పర్శరాములు, పయ్యావుల పోషయ్య,పెరుగు కొమరయ్య, పెరుగు పర్వతాలు, తేల్ల రాజు, మొగుల్ల గోపాల్, చెరుకూరి శ్రీనివాస్,భూపతి, శ్రీశైలం, మరియు పూజారుల బృందం పాల్గొన్నారు.

ఆలయం ఈవో పై చర్యలు తీసుకోవాలి

ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఒక్కపొద్దు నిష్ఠతో వచ్చి బోనాలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి మాంసాహారం కానీ మద్యం సేవించి ఈ ఆలయానికి రారు. కానీ ఆలయ ఈవో పర్యవేక్షణ లోపం కారణంగా ఆలయం ప్రాంగణంలో కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తున్నారని ఆరోపించారు. ఆలయం ఈవో సంవత్సరానికి ఒకసారి కూడా ఈ ఆలయానికి వచ్చి సందర్శించిన దాఖలు లేవన్నారు. ఈవో ఆలయానికి రావడంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయం ఈవో పై చర్యలు తీసుకోవాలని ఆలయం ఒగ్గు పూజారులు డిమాండ్ చేశారు.

బోధనోపకరణాలతో విద్యాబోధన సులభం

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ప్రాథమిక స్థాయిలో బోధనోపకరణాలతో విద్యాబోధన సులభతరమవుతుందని ఎంపీపీ శ్రీదేవి చంద్రావు అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం పరిధిలోని చింతమడక గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాశాలలో మండల స్థాయి బోధనోపకరణాలు మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు ఉపాధ్యాయులు తయారుచేసిన వివిధ బోధనోపకరణాలు పరిశీలించారు.

అనంతర వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో తొలిమెట్టు కార్యక్రమం అభివద్ధికి బోధనోపకరణాలు ఎంతో దోహదం చేస్తాయని ఉపాధ్యాయులు మారుతున్న బోధనకు అనుగుణంగా బోధనోపకరణాలు తయారు చేసుకోవాలన్నారు. అంతే కాకుండా ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మనబడి కార్యక్రమంతో పాఠశాలలు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సమ్మిరెడ్డి, రాజు ప్రభాకర్ రెడ్డి, నోడల్ అధికారి లక్ష్మయ్య, సర్పంచ్ హంసకేతన్ రెడ్డి, ఎంపిటిసి జ్యోతి దేవేందర్, ఉపసర్పంచ్ మోత్కు రవి, మాచాపూర్ సర్పంచ్ భాగ్యలక్ష్మి బాలయ్య, నర్సింహులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ మల్లేశం మృతి బీఆర్‌ఎస్‌కు తీరనిలోటు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల జెడ్పీటీసీ శెట్టె మల్లేశం మృతి భారత రాష్ట్ర సమితికి తీరనిలోటని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని ఓ గార్డెన్ లో బుధవారం మల్లేశం సంతాపసభ నిర్వహించారు. ఎమ్మెల్యే, సిద్దిపేట జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకష్ణ శర్మ మల్లేశం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి కిరాతకంగా దాడి చేసి మల్లేశంను చంపిన దుండగులను కఠినంగా శిక్షించేంతవరకు ఊరుకునేది లేదని తెలిపారు. మల్లేశం తన గ్రామం తో పాటు మండలం అభివద్ధి చేయాలనే తపన కలిగినవాడని తెలిపారు. ఎక్కడైనా చిన్న చిన్న గొడవలు జరగడం సహజం కాని చంపుకునేంతవరకు కక్షలు ఈ ప్రాంతంలో లేవన్నారు. అంతకుముందు మల్లేశం మిత్రులు తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. అనంతరం మల్లేశం కుటుంబానికి ఎమ్మెల్యే స్వతహాగా రూ.5 లక్షలు, జడ్పీ చైర్పర్సన్ తో పాటు జెడ్పిటిసిల తరపున రూ.2 లక్షల 10 వేలు, జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు సుమారు రూ. 7 లక్షలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గం, సిద్దిపేట బీఆర్ఎస్ జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ఎంసెట్ ప్రత్యేక తరగతులు

నవతెలంగాణ-దుబ్బాక

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు ఎంసెట్ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించే విధంగా ప్రతి కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సూర్య ప్రకాష్ అన్నారు. బుధవారం దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. కళాశాలకు సంబంధించిన నూతన కెసిఆర్ భవనంలో విద్యార్థులకు కొనసాగుతున్న తరగతులను పరిశీలించారు.వచ్చే వార్షిక పరీక్షల కోసం కళాశాలలో విద్యార్థుల కేటాయింపుకు సంబంధించిన వివరాలను కూడా ఆయన సేకరించారు.కళాశాల తరగతి గదుల్లో విద్యార్థులతో ఆయన మాట్లాడారు.కళాశాల నూతన భవనంలోకి మారిన సందర్భంగా విద్యార్థుల అనుభవాలను,ఇంకా అవసరమయ్యే సౌకర్యాలకు సంబంధించిన అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా మ్యాథ్స్,సైన్స్ గ్రూపుల విద్యార్థులకు ఎంసెట్ కు సంబంధించిన ప్రత్యేక తరగతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదనంగా అవసరమైన స్టడీ మెటీరియల్ కూడా సిద్దిపేట జిల్లాలో ప్రత్యేకంగా తయారు చేయించామని,ఒకట్రెండు రోజుల్లో కళాశాలకు పంపిస్తామని డిఐఈఓ చెప్పారు.కళాశాలలో బాల,బాలికల కోసం అందుబాటులో ఉన్న టాయిలెట్ గదులు,నీటి వసతి తదితర సౌకర్యాల విషయమై ప్రిన్సిపాల్తో మాట్లాడారు. బాలికలు,బాలుర కోసం ప్రతి ఫ్లోర్ లో వేర్వేరుగా టాయిలెట్లు ఉన్నాయని ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ డి ఐ ఈ ఓ కు తెలిపారు.వచ్చే ఫిబ్రవరి నెలలో ప్రాక్టికల్ పరీక్షలతో పాటు,మార్చి 15 నుంచి థియరీ పరీక్షలు ఉన్నందున విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో పాఠ్యాంశాలు చదువుకోవాలని సూచించారు.తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి, వారిని ప్రోత్సహించి పరీక్షలకు సిద్ధం చేయాలని అధ్యాపకులకు సూచించారు.నూతన భవనంలోకి తొలిసారిగా వచ్చిన జిల్లా ఇంటర్ విద్యాధికారిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బందం సన్మానించింది. లెక్చరర్లు ఇంగు శివకుమార్, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజు, శైలజ, స్వప్న, సంతోష, రఘునందన్, శ్రీనాథ్, సాంబశివరావు, రవి, స్వామి, విజయ్, నర్సింలు తదితరులున్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉపసర్పంచ్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మెదక్ ఎంపీ కి పద్మనాభునిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కండ్లకొయ్య స్వామి చరణ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఎంపీ కోటర్స్ లో బుధవారం మర్యాదాపూర్వకంగా కలిసి మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డికి వారు శుభాకాంక్షలు చెప్పారు

దౌల్తాబాద్ డాక్టర్ గా బత్తుల నాగరాజు

నవ తెలంగాణ - దౌల్తాబాద్

దౌల్తాబాద్ డాక్టర్ గా బత్తుల నాగరాజు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గత కొంతకాలంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్చార్జి డాక్టర్లతో సేవలను ప్రభుత్వం అందించింది. అనంతరం స్థానిక విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత ఆరోగ్య సేవలు నిరుపేద కుటుంబాలకు అందే విధంగా మనందరం కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సొసైటీలపై అవగాహన

నవతెలంగాణ-మర్కుక్

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని అర్హత కలిగిన ముదిరాజులు సొసైటీ లేని చోట మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకోవాలని నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఇంచార్జి కొట్టాల యాదగిరి ముదిరాజ్ అన్నారు.బుధవారం మండలం లోని పాములపర్తి పాములపర్తి గ్రామంలోని వాసానికుంటలో ముదిరాజులతో జిల్లా మత్స్య శాఖ అదికారులు ఏ మల్లేశం, జి శివప్రసాద్,సిరిసిల్ల మత్స్య సహకార అదికారి శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రత్నమ్మ అధ్వర్యంలో నూతన మత్స్య సహకార సంఘాల ఏర్పాటు పై చర్చించారు.నూతనంగా సంఘాలను ఏర్పాటు చేసుకునే వారికి వలవిసరడం, వల్ల అల్లడం, తిరగడం, ఈత కొట్టడం, వంటి టెస్టులను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రభుత్వంలో ముదిరాజ్ లకు ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తూ , సబ్సిడీ వాహనాలను పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ ముదిరాజ్ ,జిల్లా డైరెక్టర్ సత్తయ్య,తదితరులున్నారు.